www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 354 శుక్రవారం, సెప్టెంబర్ 05, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# పంట నష్టపరిహారానికి ప్రత్యేక నిధులు

## సీఎం రేవంత్‌రెడ్డి హామీ



కామారెడ్డి, సెప్టెంబరు 4: వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిభరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. (గురువారం) కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ప్రత్యేకంగా నిధులు..'వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.కార్మికులను ఆదుకుంటాం..'వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### బీఆర్‌ఎస్ కు ఇంకెన్నాళ్లు

# దోచిపెడతారు



**కరీంనగర్:** ఇరవై ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారు లంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ రోజు కరీంనగర్ జిల్లా మానకొండూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చూస్తుండగా తనను కలిసిన గ్రానైట్ వ్యాపారులను కేంద్రమంత్రి నిలదీశారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారో చెప్పాలన్నారు. తీస్తాం ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా అని అన్నారు.మోడీకి కలిసాం థాంక్స్ చెప్పారా? ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పగా మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోడీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదని కేంద్ర మంత్రి అన్నారు. గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నారు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటున్నారని, వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారని అన్నారు.నాపై నిందలు వచ్చినా ఎందుకు ఖండించలేదు?గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ జరిగిన దుష్ప్రచారాన్ని ఎందుకు ఖండించలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏనాడైనా మీరు తనకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? తాను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా తన దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తినిపించలేదు కదా, కానీ బయట మాత్రం కొందరు తనకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదని మండిపడ్డారు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నారని ఆరోపించారు.కేంద్రానికి చెల్లించింది రూ.300 కోట్లుగ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదని, బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారిన బండి సంజయ్ అన్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసిందని, దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందని అన్నారు. మరి ఆ సొమ్మును ఏం చేశారు? దీంతో కంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు.

### ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం ఒక్కో కుటుంబానికి

# రూ.25 లక్షల ఉచిత వైద్యం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ఈ హెల్త్ పాలసీ వర్తించనుంది.రాష్ట్ర వ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో హైబ్రిడ్ విధానం ద్వారా ప్రభుత్వం ఉచిత వైద్యసేవలు అందజేయనుంది. హైబ్రిడ్ విధానం కిందే మొత్తం 3,257 చికిత్సలను పూర్తి ఉచితంగా అందిస్తారు. ప్రీ-ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా కేవలం 6 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసే విధానం అమల్లోకి రానుంది. రూ.2.5 లక్షల లోపు ఖర్చులను ఇన్సూరెన్స్ కంపెనీలు భరించనున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులు భరించనుంది. ఈ కొత్త పథకం 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల ఇతర కుటుంబాలకు వర్తించనుంది. మరోవైపు, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలలో కొత్త వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు కేబినెట్ అనుమతించింది.

### దేశాభివృద్ధికి డబుల్ డోస్- మరింత ముందుగానే

# ఆత్మనిర్భర భారత్



జీఎస్టీ 2 దేశాభివృద్ధికి డబుల్ డోస్ అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంస్కరణలతో మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దిల్లీలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారితో సమావేశమైన ప్రధాని మోదీ, టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు దారి చూపాలని సూచించారు. స్వదేశీ వస్తు వినియోగం, మేడిన్ ఇండియాను విద్యార్థి దశలోనే నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. జీఎస్టీ శ్లాబ్?ల హేతుబద్ధీకరణతో వ్యాపార నిర్వహణ సులభతరమై, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. వోకల్ ఫర్ లోకల్ నినాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయని ప్రధాని తెలిపారు. స్వదేశీ డే, స్వదేశీ వీక్ ను పండుగగా నిర్వహించుకోవాలని చెప్పారు.

"మన దేశంలో పుట్టిన, తయారైన వస్తువు ఏదైనా సరే మన దేశ కార్మికుల శ్రమతో తయారైనది, మన దేశ మట్టిలోని సువాసనతో నిండుకొని ఉన్నది నా దృష్టిలో స్వదేశీ. ఈ విషయంలో మనమంతా గర్వంతో ఉండాలి. ప్రతి ఇంటిలో ఒక బోర్డు పెట్టాలి. ప్రతీ ఇంటిపై జెండా మాదిరిగా ప్రతి ఇంటిలోనూ స్వదేశీ అని బోర్డు పెట్టాలి. పిల్లలకు దాని గురించి వివరించాలి. ప్రతీ దుకాణంలోనూ దుకాణదారు స్వదేశీ బోర్డు పెట్టాలి. ఇది స్వదేశీ వస్తువు అని గర్వంగా చెప్పాలి. "

### బీఆర్‌ఎస్‌లో కవిత కుంపటి వెనుక

# రగులుతున్న రాజకీయం



**హైదరాబాద్ :**ఈ నాలుగుస్తంభాల రాజకీయం రసవత్తరంగా మారింది. పార్టీ నుంచి కవిత బయటకొచ్చింది, మనసులో విషయం బయటపెట్టింది.. ఎవరో ఒక మనిషి వెనుక ఉండడం వల్లే ఇందతా అని బీఆర్ఎస్ అంటోంది. కానీ.. కవిత చెబుతోంది ఇంకాస్త డిఫరెంట్. హరీష్‌రావు, సంతోష్ వెనుక రేవంత్ ఉన్నారంటున్నారు ఆమె. గతంలో పార్టీ వీడిన నేతలందరూ వీళ్లిద్దరి వల్లనే అంటూ తేల్చేశారు కూడా. ఈ రెండు వెర్షన్స్‌కి రేవంత్ ఘాటు కౌంటరే ఇచ్చారు. ఉంటేగింటే నాయకుడిగా ప్రజల ముందు ఉంటానుగానీ ఎవరెవరి వెనకో తానెందుకు ఉంటానన్నారు. పార్టీ నుంచి సస్పెన్షన్ తర్వాత గులాబీబాస్‌కి సన్నిహితంగా ఉండే ఆ ఇద్దరిపైనే మాటల తూటాలు ఎక్కుపెట్టారు కవిత. హరీష్‌రావు, సంతోష్‌రావు పై తీవ్ర విమర్శలు చేశారు.నమ్మిన అధినేతను వెన్నుపోటు పొడవాలని చూస్తున్నారని, కల్వకుంట్ల కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్రపన్నారని ఆరోపించారు కవిత. కలికాలంలో పెద్దాయన వారిని నమ్ముతున్నా.. మేకవన్నె పులుల నిజస్వరూపం త్వరలోనే బయటపడుతుందన్నారు. రెండేళ్లుగా ఈ కేసును సీబీఐకి ఎందుకివ్వలేదో రేవంత్ చెప్పాలన్నారు.


### సోనియా గాంధీ ఓటరు ఐడీపై

# కోర్టులో సవాల్



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీపై ఓ వివాదం వెలుగులోకి వచ్చింది. ఆమె భారతీయ పౌరసత్వం పొందక ముందే, అంటే 1980లోనే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపిస్తూ ఢిల్లీ కోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. 1983లో సోనియా అధికారికంగా భారత పౌరసత్వం పొందినట్లు డాక్యుమెంట్లు చెబుతున్నాయి. కానీ అంతకు ముందే ఆమె ఓటరు ఎలా అయ్యారనే సందేహంతో ఈ పిటిషన్ దాఖలైంది.పిటిషన్‌లో ఏముందంటేవికాస్ త్రిపాఠి అనే వ్యక్తి సీనియర్ అడ్వకేట్ పవన్ నారంగ్ ద్వారా ఈ పిటిషన్‌ను కోర్టులో దాఖలు చేశారు. ఇందులో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం సోనియా గాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందారు. కానీ 1980లో న్యూఢిల్లీలో ఓటర్ల జాబితాలో ఆమె పేరు నమోదైంది.1982లో ఆ పేరు జాబితా నుంచి తొలగించబడింది. 1983లో మళ్లీ ఆమె పేరు జాబితాలో చేరింది. దీనిపై పిటిషనర్ అనుమానం వ్యక్తం చేస్తూ, ఆమెకు అప్పట్లో ఏ డాక్యుమెంట్లు ఉన్నాయని, ఆ సమయానికి పౌరసత్వం లేని స్థితిలో ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

# నిధులు విడుదల చేయాలి



**ఢిల్లీ:** కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డిల సమావేశం ముగిసింది. ఈ మేరకు రాష్ట్రంలో కామారెడ్డి, నిజామాబాద్ సహా ఏడు జిల్లాల్లో వచ్చిన వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక అంచన నివేదికను అమిత్ షాకు అందజేశారు. ఈ మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందాలు పర్యటించేల వెంటనే ఆదేశాలు ఇస్తామని అమిత్ షా తెలిపినట్లు సమాచారం. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని అమిత్ షాను మంత్రుల బృందం కోరింది.

### 8ఏళ్ల తర్వాత మోదీ సర్కార్ తన తప్పును

# తెలుసుకుంది



**న్యూ ఢిల్లీ :**జీఎస్‌టీ సంస్కరణల్లో భాగంగా శ్లాబ్‌ల రేట్లను నాలుగు నుంచి రెండుకు తగ్గించటాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం స్వాగతించారు. కానీ, ప్రభుత్వం ఈ తప్పును తెలుసుకోవడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. అధిక పన్ను రేట్ల వల్ల ఎనిమిదేళ్లుగా పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కానీ తాజా సంస్కరణలతో వారికి ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు వన్ నేషన్-వన్ ట్యాక్స్‌ను వన్ నేషన్-నైన్ ట్యాక్స్‌గా మోదీ సర్కార్ మార్చిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు.జీఎస్‌టీ ఎప్పుడూ 'గుడ్ అండ్‌సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం అన్నారు. జీఎస్‌టీ హేతుబద్ధీకరణ, రేట్లు తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ నిర్ణయం తీసుకోవడానికి ఎనిమిదేళ్లు పట్టడం చాలా ఆలస్యమే అని పేర్కొన్నారు. ఎనిమిదేళ్ల క్రితం ఈ చట్టం అమలు చేసినపుడు, అది తప్పు, అటువంటి పన్నును విధించకూడదని తాము, అప్పటి ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్? సుబ్రమణియన్? సలహా ఇచ్చామని తెలిపారు. 2017లో భారత్?లో ప్రవేశ పెట్టిన జీఎస్?టీ లోపాల గురించి కాంగ్రెస్ చేసిన విజ్ఞప్తిని మోదీ సర్కారు పట్టించుకోలేదని విమర్శించారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడే వ్యతిరేకించాం : ఖర్గేజీఎస్?టీని సరళీకరించాలని పదేళ్లుగా తాము డిమాండ్ చేస్తున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ జీఎస్?టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన చెప్పారు. ఇప్పుడు అదే బీజేపీ ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో జీఎస్?టీ వసూలు చేస్తోందని ఖర్గే ఆరోపించారు. సామాన్యుల నుంచి అధికపన్నులు వసూలు చేస్తూ దాన్ని గొప్ప పనిగా చెప్పుకుంటోందన్నారు. వ్యవసా య రంగానికి చెందిన 36వస్తు వులపై పన్ను విధించటం దేశచరిత్రలో ఇదే మొదటిసారి అని ఖర్గే దుయ్యబట్టారు. మల్లికార్జునదేశంలో జీఎస్‌టీ వసూళ్లలో మూడింట రెండోవ ంతులు మధ్యతరగతి వర్గాల నుంచే వస్తున్నాయని, బిలయ నీర్లు కేవలం మూడు శాతం మాత్రమే చెల్లిస్తున్నారని ఖర్గే పేర్కొన్నారు. పాలు, పెరుగు, పిండి, ధాన్యాలు, పెన్సిళ్లు, పుస్తకాలు, ఆసుపత్రి ఖర్చులు- ఇలాంటి రోజూవారి వస్తువులపై మోదీ ప్రభుత్వం జీఎస్?టీ పన్ను విధించిందని తెలిపారు. అందుకే తాము బీజేపీ జీఎస్‌టీకు 'గబ్బర్?సింగ్ టాక్స్'గా పేరు పెట్టామని తెలిపారు. 2019 -2024 లోక్?సభ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో కాంగ్రెస్? పార్టీ జీఎస్?టీ సంస్కరణలను డిమాండ్? చేసిందని గుర్తుచేసుకున్నారు. 2011లో ఆర్థిక మంత్రి ప్రణబ్? ముఖర్జీ తీసుకువచ్చిన జీఎస్?టీ బిల్లును బీజేపీ వ్యతిరేకించిందని ఆయన ఆరోపించారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులుకు కోట్ల ఎకరాలకు పైగా పంటలకు సరిపడా యూరియా అందించక పోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04(పీపుల్స్ న్యూస్):** నేడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియా పంపించకుండా సగం యూరియా అందించి సరిచేసుకోని అని చెప్పడం కేంద్ర ప్రభుత్వానికి సరైన విధానం కాదని గత రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సకాలంలో యూరియా అందించాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల కనీస అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు కావలసిన యూరియాను వెంటనే అందించి రైతుల పంటలను కాపాడాలని వారు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు జోగుల సమ్మయ్య నాలుక అశోక్ సుధమల్ల బిక్షపతి భామల పెల్లి అశోక్ సుధా మల్ల సంతోష్ పాల్గొన్నారు

## ములుగు జిల్లా ములుగు మునిసిపాలిటీ లో దారుణం



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్):**ములుగు మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్ మైదానం మహేష్ (30 ఏళ్లు), గత 4 నెలలుగా జీతం రాకపోవడం వల్ల కుటుంబం గడువక మనోవేదన తో ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చింది. అతనికి భార్యతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు ఇవ్వలేని మంత్రిత్వం, బాధ్యత లేని ప్రభుత్వం ఎందుకు? ములుగు నియోజకవర్గ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రతిరోజూ ప్రచారంలోనే బిజీ కానీ, మున్సిపాలిటీ కార్మికుల కష్టాలపై ఒక్క మాట కూడా లేవు.ఇది పబ్లిసిటీ పాలన కాదు, పేదల ప్రాణాలు తీస్తున్న కాంగ్రెస్ నిర్లక్ష్యం. బీజేపీ ములుగుతక్షణమే మున్సిపాలిటీ కార్మికుల బకాయి జీతాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ప్రజల పక్షాన బీజేపీ పోరాటం ఆపదు.భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా

## రిపోర్టర్ యోహాన్ గుండె పోటు తో హఠాన్మరణం

**యోహాన్ కు నివాళ్ళలర్పించిన పలువురు జర్నలిస్టులు,**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04, (పీపుల్స్ న్యూస్) :** ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి కూకట్ పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య , సభ్యులు చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మృతి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతు న్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవి కుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం

**స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్**

**లాలాగూడ , సెప్టెంబర్ 04, (పీపుల్స్ న్యూస్) :** సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ప్రత్యేక చొరవతో స్మశాన వాటికను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. నార్త్ లాలాగూడలోని సత్య హరిశ్చంద్ర శ్మశాన వాటికలో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నడలక్ష్మి శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మశాన వాటిక ద్వారం వద్ద షెడ్డు



నిర్మాణ పనులు, దింపుడు గల్లం నిర్మాణంతో పాటు షెడ్డు, స్మశాన వాటిక వెనుక భాగంలో ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ఈ సందర్భంగా శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రూ.50.50 లక్షల వ్యయంతో స్మశాన వాటికను అభివృద్ధి చేసేందుకు పనులను ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ తివారి, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, మనోహర్, దాసరి శ్రీనివాస్, అమర్, ఎల్లయ్య, మహమ్మద్ , పొన్నాల రాజు, దేవయ్య,శంకర్,నర్సింగ్, అయోధ్య, రామస్వామి, గోనె శ్రీను, సలీం, జావేద్, గౌస్, రమా, కనకమ్మ, భాగ్య, వర, స్మశాన వాటిక కమిటీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి మహేందర్, ప్రతినిధులు హనుమంతు , దేవా, సంతోష్, వెంకటేష్,జగదీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఊరేగింపుల్లో డీజేలకు నో పర్మిషన్


**ములుగు జిల్లా పోలిస్ డిపార్ట్మెంట్**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్)** వినాయకుడి నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని నిబంధనలను అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మండల ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.

## మంగపేట , ఏటూరునాగారం మండలాలలో మీసేవ సెంటర్ల తనిఖీలు







**నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు**
**మంగపేట తహశీల్దార్ రవీందర్**
**అతి త్వరలో ఏటూరునాగారం లో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు**
**ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.**
**ములుగు జిల్లాలో వరుస తనిఖీలు.**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్)**మంగపేట మండలం లోని పలు మీసేవ కేంద్రాలను తహశీల్దార్ రవీందర్ , ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ఈ ఎస్ డి. గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడప వలనని సూచించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్ , భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు.ఏటూర్ నాగారం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ల ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, బర్త్ డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సరూర్నగర్ కట్టను పరిశీలించిన రాచకొండ సీపీ









**రాచకొండ, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 04, (పీపుల్స్ న్యూస్ ) :** సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరూర్నగర్ కట్టను రాచకొండ సిపి సుధీర్ బాబు సందర్శించి చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిపి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఇప్పటివరకు 3వేలు గణనాధులు నిమజ్జనం కాగా, ఇంకా 20 వేల విగ్రహాల వరకు రాచకొండ పరిధిలోని పలు చెరువులు కుంటలలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని సుధీర్ బాబు తెలిపారు. ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఆటంకం కలగకుండా అధికారులు, పోలీసులు షీ టీమ్స్ , ఎస్ఓటీ టీం , మెడికల్ ట్రీట్మెంట్ టీమ్స్ కూడా సిద్ధంగా ఉంచామని సుధీర్ బాబు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 12 వేల మంది పోలీసు అధికారులతో ఈ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులతో కలిసి సరూర్ నగర్ చెరువులో ఉన్న బోటులో ఎక్కి అక్కడి వాతావరణాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ పండుగలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశాం

**డిజి , కమిషనర్ ఆఫ్ పోలీసు సి.వి. ఆనంద్.**





**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో ,సెప్టెంబర్ 04, (పీపుల్స్ న్యూస్) :** ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా జరగనున్న వేడుకలకు, గణేష్ విగ్రహాల కదలికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని డిజి , కమిషనర్ ఆఫ్ పోలీసు సి.వి. ఆనంద్ అన్నారు. గురువారం గణేష్ విగ్రహ నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ పండుగ ఉత్సవాల కొరకు ఆయనతో పాటు అదనపు సి.పి. లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్, డి.సి.పి. స్పెషల్ బ్రాంచ్ కె. అపూర్వ రావు, డి.సి.పి. ఐ.టి. సెల్ పుష్ప డి.సి.పి. స్మిత్ , ఇతర అధికారులు అడిషనల్ సి.పి. క్రైం పి. విశ్వప్రసాద్, జాయింట్ సి.పి. ట్రాఫిక్ డి. జోయల్ డెవిస్ , ఇతర జోనల్ డి.సి.పి.లు భద్రత , బందోబస్తు ప్రణాళికలను సమీక్షించడానికి అధికారులతో పూర్తి విశ్లేషణతో ఒక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సివి ఆనంద్ మాట్లాడుతూ ఐదో తేదీన ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు శుక్రవారం కావడంతో, చివరి నిమిషంలో నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లు చేస్తారని దానికి తగ్గటు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆరో తేదీ (నిమజ్జనం): గణేష్ నిమజ్జనం ఆరో తేదీన జరుగుతుందన్నారు. ఖైరతాబాద్ గణేష్ విగ్రహం కదలిక , నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. కేంద్ర హోం మంత్రి ఎంజే మార్కెట్‌లో ఒక ర్యాలీలో పాల్గొనడానికి కేంద్ర మంత్రి వస్తున్నందున, అందుకు తగ్గట్టుగా భద్రతను పెంచడం జరుగుతుందన్నారు. ఈ నిమజ్జనం ప్రక్రియ దాదాపు 40 గంటల పాటు కొనసాగుతుందని, దాని కోసం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలోని అన్ని ప్రాంతాలలో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ బృందాలు తమ పర్యవేక్షణను పెంచాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. నిమజ్జనం ఊరేగింపు మార్గమధ్యంలో, బషీర్ బాగ్, ఎం.జె. మార్కెట్ వంటి పెద్ద కూడళ్ల వద్ద ట్రాఫిక్ ప్రణాళికను పటిష్టం చేయాలని చెప్పామన్నారు. మండప నిర్వాహకులు ఎటువంటి ఆలస్యం లేకుండా విగ్రహాలను నిమజ్జనం చేయాలని కోరారు. విగ్రహాలను తీసుకువచ్చిన వారికి అవసరమైన అన్ని లాజిస్టికల్ మద్దతును అందించాలని పోలీసులకు సూచించారు. పోలీసులకు సమాచార లోపం లేకుండా ఉండేందుకు అదనంగా వి.హెచ్.ఎఫ్ సెట్లు సమకూర్చాలని సూచించారు.ఊరేగింపు మార్గంలో ప్రతి కూడలి వద్ద, బ్రిడ్జిల వద్ద ఎత్తుకు సంబంధించిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించడమే కాకుండా, ఊరేగింపులో పాల్గొనే ప్రతి వాహనం యొక్క డ్రైవర్ల సమాచారాన్ని సేకరించుకోవాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఊరేగింపు మార్గ మధ్యలో ఎలాంటి అడ్డంకులు లేకుండా జీ.హెచ్.ఎం.సి అధికారులతో సమన్వయంతో చూసుకోవాలని తెలిపారు. వెల్‌కమ్ స్టేజ్‌లు రోడ్డును పూర్తిగా ఆక్రమించుకోకుండా, ఊరేగింపుకు ఆటంకం కలిగించకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని సూచించారు. మార్గ మధ్యలో కేబుల్స్ లేదా చెట్ల కొమ్మల వల్ల విగ్రహాలు ఆగకుండా చూసుకోవాలని కూడా ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు సి.పి. లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్, డి.సి.పి. స్పెషల్ బ్రాంచ్ కె. అపూర్వ రావు, డి.సి.పి. ఐ.టి. సెల్ పుష్ప డి.సి.పి. స్మిత్ , ఇతర అధికారులు అడిషనల్ సి.పి. క్రైం పి. విశ్వప్రసాద్ జాయింట్ సి.పి. ట్రాఫిక్ డి. జోయల్ డెవిస్ ఇతర జోనల్ డి.సి.పి.లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## గణపతిని ఆరాధించడంతో సకల శుభాలు కలుగుతాయి

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04, (పీపుల్స్ న్యూస్ ) :** గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. వినాయక నవరాత్రులు పురస్కరించుకుని ఎస్పీ నగర్ యూత్ అసోసియేషన్ అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మూసాపేట్ లోని ఎస్పీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ముఖ్య అతిథిగా విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన సంస్కృతిలో ముఖ్యమైన మొదటి పండుగ పిల్లలు, యువత,పెద్దలు అందరు ఎంతో సంతోషంతో ఆనందంగా జరుపుకునే వినాయక చవితి అని అన్నారు. ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలని, విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలను తొలిగిపోయి ఏ పని ప్రారంభించిన విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము వినయ్, తూము సంతోష్, ప్రకాష్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, సంతోష్, చోట మొయిజ్, బాలయ్య, శ్రీధర చారి, అఖిల్, ఆనంద్, హేమంత్, రాజు, పూర్ణ చందర్, దేశాల్ మిత్ర మండలి సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న యువకుడి అరెస్ట్ రిమాండ్ కి తరలింపు



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్)** గుర్తు తెలియని వ్యక్తి గంజాయి రవాణా చేస్తున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వాహన తనిఖీ చేయగా నెంబర్ ప్లేట్ లేని %=%15 మోటార్ సైకిల్ పై ఒక వ్యక్తి అనుమాన స్పదంగా కనిపించగా ఆతనని ఆపి అతని బండి మీద ఉన్న సంచి ని తనిఖీ చేయగా అతని వద్ద ఎండు గంజాయి 360 గ్రాములు లభ్యం అయినది, వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించగా అతని యొక్క వివరాలు లద్దునూరి పవన్ సారయ్య వయస్సు:25 కులం:మాదిగ వృతి:మెకానిక్ ఇంచెర్ల ములుగు మండలం అని తెలిసింది, ఇతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము సీలేరు నుండి గంజాయి తెచ్చి ఇంచెర్ల లోని అతని ఇంట్లో దాచి పెట్టి అట్టి గంజాయి ని ములుగు, వెంకటాపూర్ పరిసర ప్రాంతాలలోని గంజాయి త్రాగే అలవాటు ఉన్న యువతకు అమ్ముతుంటానని ములుగు లో అమ్ముటకు వస్తున్నానని తెలపగా, అట్టి గంజాయి తో పట్టు బడిన వ్యక్తిని 382/2025 లో చట్టం ద్వారా నమోదు చేసి అతని వద్ద నుంచి మోటార్ సైకిల్, 360 గ్రాముల గంజాయి మరియు మొబైల్ సీజ్ చేసి,రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇట్టి వాహన తనిఖీలాలో ములుగు ఎస్సైలు సి హెచ్ వెంకటేశ్వరా రావు సి హెచ్ రమేష్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
శుక్రవారం,
సెప్టెంబర్ 05, 2025


# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి/ :** గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్లోని గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని. విద్యార్థులు చదువుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్ కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంబాడిలపై అనుచిత వాక్యాలు చేసినా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని

### పరిగి లో నిరసన చేపట్టిన లంబాడి గిరిజన సంఘాల నాయకుల



**వికారాబాద్:** గిరిజనులపై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించిన గిరిజన సంఘాలు లంబాడి హక్కుల పోరాట సమితి బంజారా సంఘాల నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండి ఈ దేశ ములనివాసులు భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినారు. 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931 లో నిజాం రాజులు చేపట్టిన కులగణన లో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ – 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారు అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సమ త్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసింది అని అన్నారు,1969 కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారి నెత్రు త్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభ ల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ నెం 108 అఫ్ 1976)తేదీ :సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో సక్రమ సంఖ్య 29 గలో చేర్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గారు గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. తేదీ 24/07/2025 నా వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై ప్రతిపక్షాల ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు ఈ కార్యక్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జరుపల్లా శీను నాయక్,సింగం, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, బి హెచ్ పి ఎస్ దోమ మండల అధ్యక్షులు చందు నాయక్, లంబాడి ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, దోమ మండల నాయకులు మూడవత్ రవీందర్, దేవనాయక్, కుల్కచర్ల నాయకులు శంకర్, పరిగినియోజకవర్గం లోని విద్యార్థిని విద్యార్థులు, సందీప్, నవీన్ నాయక్,మేధాలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పెద్ద సారు కొప్పుల హరీశ్వర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

### నివాళులర్పించిన అభిమానులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు







**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 5 పరిగి :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి, వర్ధంతి వేడుకలు గురువారం నాడు కుటుంబ సభ్యులు పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ప్రతిమారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, దీప్తి రెడ్డి, అర్చన రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు పరిగి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ హరిశ్వర్ రెడ్డి ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆయా మండల కేంద్రాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి అభిమానులు కార్యకర్తలు పలువురు మాట్లాడుతూ.... పరిగి నియోజకవర్గానికి వరసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది పరిగి నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ అండగా నిలిచిన మహానేత హరీశ్వర్ రెడ్డి, ఆయన హాయంలో పరిగి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేశారని వారు తెలిపారు. అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం పరిగి ప్రజల దురదృష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి



**నాగర్ కర్నూలు :**సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించ బోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.విజయ్ కుమార్, సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు. అందుకు యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు, గుండె పరీక్షలు, ఈసిజీ, టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, గుండె సంబంధిత వైద్యులు, న్యూరాలజీ, ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టియూడబ్ల్యూజే ఐజేయు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ (9704575988) ను సంప్రదించాలని కోరారు. వారితోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షులు వెంకటస్వామి, తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ ఉన్నారు.

# గుండె పోటుతో రిపోర్టర్ హఠాన్మరణం

### అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: ఎర్ర యాకన్న



**కూకట్ పల్లి :** 'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న సభ్యులు చింతల్లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడం లో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవి కుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో రోజా దేవి రంగారావు




**కూకట్ పల్లి :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ ఆర్పి కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఇందిరా తో కలసి జెట్ పి హెచ్ ఎస్ కూకట్పల్లి లో చదువుకున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సహా విద్యార్థులతో కలసి ఆర్ పి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా ఉన్న ఇందిర, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సన్మానం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ భారత దేశ మాజీ రాష్ట్రపతి, మహా విద్యావేత్త, తత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాత్రను స్మరించుకుంటూ, సమాజ భవిష్యత్తు నిర్మాణంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. విద్య మాత్రమే కాదు, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో నాటేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొంటూ, ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మరొక్కసారి ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి. ఇందిరా హెచ్.ఎం, రవీందర్, నరసింహ సర్, సంధ్యరాణి, గోపిక, చంద్ర రాణి, అఫ్సారా , సహా విద్యార్థులు రాజేందర్ ,శ్రీనివాస్ , నరేష్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న యూరియా లారీని పట్టుకున్న పోలీసులు

### పరిశ్రమలకు వాడే యూరియా గా అనుమతులు - నిర్ధారణ కొరకు ల్యాబ్ కు పంపిన యూరియా శాంపిల్స్





**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 5 పరిగి :** రాష్ట్రంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతూ ఆందోళనలు చేపడుతుంటే మరో పక్క కొంతమంది అక్రమార్కులు అక్రమంగా యూరియా తరలిస్తున్నారు. రైతులకు యూరియా దొరకక రోజుల తరబడి లైన్ లో నిలబడి రైతులు పడిగాపులు కాస్తుంటే మరోపక్క కొందరు అక్రమ వ్యాపారులు, అధికారుల కళ్ళు కప్పి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు యూరియా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిలో భాగంగానే గురువారం నాడు తెల్లవారుజామున కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేఏ 56 9334 గల లారీలో ఉన్నటువంటి సుమారు 30 టన్నుల యూరియా, ను వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామ సమీపంలోని ఓ ప్లైవుడ్ కంపెనీ దగ్గర లారీ నుండి ట్రాక్టర్లలో అన్లోడ్ చేస్తుండగా పక్కా సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, యూరియా లోడుతో ఉన్న లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఇట్టి యూరియా కేవలం పరిశ్రమలకు వాడేందుకు ఉపయోగించేది అంటూ లారీ డ్రైవర్ చెప్పడంతో అక్కడే ఉన్న వ్యవసాయ అధికారిని వాటికి సంబంధించిన పత్రాలు చూపించమని లారీ డ్రైవర్ ని అడగగా అట్టి యూరియా కు సంబంధించిన అనుమతి పత్రాలు లారీ డ్రైవర్, అధికారులకు చేయించడం జరిగింది. వ్యవసాయ అధికారిని రజిత అట్టి యూరియా షాంపిల్స్ ను స్వీకరించి ల్యాబ్ కు పంపినట్టు ఆమె తెలిపారు. ఇట్టి రిపోర్టు వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏ ఓ. రజిత తెలిపారు.
అయితే ఇట్టి యూరియా,ను ప్లైవుడ్ క్వాలిమినేజషన్ కోసం వాడుతున్నట్టు సమాచారం కొందరు అక్రమ వ్యాపారులు కంపెనీ యజమానులతో కుమ్మక్కై ఆయా ఫర్టిలైజర్ షాపుల నుండి తక్కువ ధరకు యూరియా,ను కొనుగోలు చేసి యూరియా సంచులను మార్చిడి చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాట్టు ఆరోపణలు ఉన్నాయి. రైతులకు అందాల్సిన యూరియా ఇలా అక్రమంగా ఇతర ప్రాంతాలకు కంపెనీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఓ పక్క రైతులు పంటకు సరిపడా యూరియా దొరకక రాత్రింబవళ్లు ఫర్టిలైజర్ షాపుల ముందు చెప్పులు లైన్ లో పెట్టి పడిగాపులు కాస్తుంటే మరోపక్క కొందరు ఫర్టిలైజర్ కు సంబంధించిన అక్రమ వ్యాపారులు వివిధ కంపెనీల యాజమాన్యంతో కుమ్మక్కై రైతులకు అందాల్సిన యూరియాను కంపెనీలకు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు ఆరోపిస్తున్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 5 పరిగి :** అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (ఇందిరమ్మ) ఇల్లు ఇవ్వాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని రాపోల్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కురువ శేఖర్ ఇల్లు పూర్తిగా కూలిపోవడం జరిగింది. పటానికి ఇల్లు లేక దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మండల బిజెపి నాయకులు, ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అనేక రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం కింద ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకు కాకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వటం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలుగా ఏర్పాటు చేసి, పార్టీ కార్యకర్తల కోసమే ఇందిరమ్మ ఇల్లు అనే పరిస్థితిని గ్రామాల్లో తీసుకొని వచ్చారన్నారు. ఇటీవల వర్షాల కారణంగా అనేక మంది నిరుపేదల ఇల్లు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కనీసం వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు వచ్చేటటువంటి డబ్బులలో సిగా భాగం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్నప్పటికీ, నరేంద్రమోదీ ఎక్కడ పేరు రాకుండా ఇందిరమ్మ ఇల్లుగా పథ కాన్ని మార్చారని, దాన్ని కూడా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు మాత్రమే ఇవ్వటం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, నిజమైన లబ్ధిదారు లను గుర్తించి అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాల ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణనాథుడు పూజలతో ప్రజలు సంతోషం గా సుఖశాంతులతో వర్ధిల్లాలి మున్సిపల్ కమిషనర్

**సూర్యాపేట :** శ్రీశ్రీశ్రీ వినాయక చవితి సందర్భంగా గణనాథుడి పూజలు భక్తి శ్రద్ధలతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆలయంలో ఘనంగా నిర్వహించారు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మహిళా సిబ్బంది గణనాథుడికి పూజలు నిర్వహించారు, అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి స్వయంగా పాల్గొని ఆ గణనాథుడికి పూజలు నిర్వహించారు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించినట్లయితే విఘ్నాలు తొలగిపోతాయని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించినట్లయితే మీ కుటుంబంలో మంచి జరుగుతుందనితెలియజేశారు, ఈ పూజా కార్యక్రమంలో మాజీవార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, ఉపేందర్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,






# మహా నిమజ్జనానికి జిహెచ్ఎంసి భారీ ఏర్పాట్లు




**హైదరాబాద్:** వినాయక నిమజ్జన మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని జిహెచ్ఎంసి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. హుస్సేన్ సాగర్ పరిసరాల్లో విగ్రహాల నిమజ్జనం సజావుగా సాగేందుకు క్రేన్లు, లైటింగ్, మొబైల్ టాయిలెట్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు సిద్ధంగా ఉంచగా, నగర వ్యాప్తంగా 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లను అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాల వద్ద మాత్రమే విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఉందని పోలీసులు తెలిపారు. ఐదు ఫీట్ల లోపు విగ్రహాలను నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ వద్ద ఏర్పాటు చేసిన బేబీ పాండ్స్‌లోనే నిమజ్జనం చేయాలని అధికారులు సూచించారు. ప్రత్యేకంగా హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ఫోకస్ లైట్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. అదనంగా, మూడు షిఫ్టుల్లో సుమారు 4వేల మంది సిబ్బందితో క్లీనింగ్ పనులను చేపట్టనున్నారు. ట్యాంక్ బండ్‌పై నిమజ్జనానికి కేవలం చివరి రోజున మాత్రమే అనుమతించారు. ఈ మహా నిమజ్జనం కోసం జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, పోలీసులు, ఇతర శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి. దాదాపు 50 వేల వినాయకుడి విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

# భాగ్యనగరానికి అమిత్ షా తెలంగాణ బీజేపీలో తేల్చాల్సిన లెక్కలు ఏమైనా ఉన్నాయా



**హైదరాబాద్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా భాగ్యనగరం గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు చీఫ్ గెస్ట్ గా వస్తున్నారు. అమిత్ షా స్వామి కార్యంతో పాటు పార్టీ కార్యం కూడా పూర్తి చేసే ప్లాన్ తో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ షా సడెన్ సౌత్ ట్రిప్ కు కారణమేంటి..? తెలంగాణ బీజేపీలో తేల్చాల్సిన లెక్కలు ఏమైనా ఉన్నాయా? సెప్టెంబర్ 6వ తేదీన గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాబోతున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.10కి బేగంపేట్ ఎయిర్ పోర్టు చేరుకుంటారు. అక్కడ నుంచి పక్కనే ఉన్న ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు బీజేపీ నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత హోటల్ లోనే ఏర్పాటు చేసిన 48 ఏళ్ల భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి ప్రస్థానం ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.10 నుంచి 5 వరకు ఎంజే మార్కెట్ వద్ద నిమజ్జన శోభాయాత్రలో పాల్గొంటారు. గంగమ్మ ఒడికి తరలివస్తున్న గణనాథులకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. తిరిగి 5 గంటల తర్వాత బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా హైదరాబాద్ వస్తున్నా.. తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక తర్వాత తొలిసారి రాష్ట్రానికి రానుండటంతో కొన్ని సరిచేయాల్సిన కొత్త లెక్కలు ఉన్నాయని షా భావిస్తున్నారట. అందుకే బీజేపీ నేతలకు ఈ పర్యటనలో గంటసేపు టైమ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాషాయదళంలోని అంతర్గత కలహాలు పార్లమెంట్ సమావేశాల సమయంలోనే అధిష్ఠానం దృష్టికి చేరడంతో వాటికి ట్రీట్‌మెంట్ ఇస్తారని నేతలు అనుకుంటున్నారు. రాష్ట్రంలో ఇటీవల పరిణామాలు, కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత వ్యవహారం, వరదల నష్టాలు, కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా రాష్ట్ర కమిటీ ఏర్పాటు కోసం ఇప్పటికే ఒకసారి ఢిల్లీ వెళ్లి వచ్చి రాంచందర్ రావుకు ఈ టూర్ లో జాబితాపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేతల మధ్య సమన్వయ లోపం, ఇంటర్నల్ వార్ పై వార్నింగ్ ఇచ్చే అవకాశం లేకపోలేదన్న చర్చ జోరుగా సాగుతోంది. సంస్థల ఎన్నికలకు యంత్రాంగం సిద్ధమవుతున్న వేళ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంపై రాష్ట్ర నాయకులకు అమిత్ షా దిశానిర్దేశం చేయనున్నారు. టీబీజేపీ నయా చీఫ్ రాంచందర్ రావు నేతల నుంచి అందుతున్న సహకారం, పార్టీ పరిస్థితి, అందిపుచ్చుకోవాల్సిన అవకాశాలపై అమిత్ షా పక్కా ప్రణాళికలతో నేతలకు మాస్టర్ ప్లాన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. హైకమాండ్ సిగ్నల్ ఇస్తే నిమజ్జనం తర్వాత కొత్త టీమ్ ను రాంచందర్ రావు ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది.

# మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు



**సిద్దిపేట :** కాంగ్రెస్ సర్కారు పాలనలో రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రా వద్ద పడిగాపులు కాస్తున్నారు. సరఫరాపై ప్రభుత్వం చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు.. కుస్తీలు పడుతున్నారు. అయినా యూరియ లభించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులను ఎక్కడిక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా కొరత తీర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కవిత ఆరోపణలతో తెరపైకి నేరెళ్ల కేసు



**రాజన్నసిరిసిల్ల:** నేరెళ్ల ఇసుక లారీల కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసులో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌రావుపై తంగలపల్లి పీఎస్‌లో నేరెళ్ల బాధితుల ఫిర్యాదు చేశారు. సంతోష్ రావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళిత కుటుంబాలపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడానికి సంతోష్ రావు కారణమని, కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చేలా సంతోష్ రావు వ్యవహరించారని మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్సీ కవిత నేరెళ్ల కేసులో మాజీ ఎంపీ సంతోష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి నేరెళ్ల బాధితుల కేసు తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరక పోలీసులు కేసు నమోదు చేస్తారా..? లేదా..? అనేది చర్చనీయాంశంగా మారింది. రాజన్నసిరిసిల్ల జిల్లా నేరెళ్లలో ఇసుక లారీలను తగలబెట్టారనే ఆరోపణలపై దళితులను, బీసీ యువకులను పోలీసులు నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసిన విషయం తెలిసిందే. ఇసుక లారీ ఢీకొని, ఓ వ్యక్తి మృతి చెందడంతో ఆగ్రహించిన స్థానికులు పలు ఇసుక లారీలను తగులబెట్టారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కొందరిని చిత్రహింసలకు గురిచేశారు. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ఘటన జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది.

# మరోసారి రికార్డు ధర పలికిన మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూ




**హైదరాబాద్, సెప్టెంబరు4:** నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా లడ్డూ వేలం పాటలను నిర్వాహకులు వైభవంగా నిర్వహిస్తున్నారు. సిటీలో మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ప్రతి ఏడాది అంతకంతకూ ఈ లడ్డూ ధర రికార్డ్ బ్రేకవుతోంది. తాజాగా మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూ ఈ ఏడాది కూడా అధిక ధర పలికింది. మాదాపూర్ మై హోమ్ భుజాలో లడ్డూ వేలం పాట రికార్డు బ్రేక్ చేసింది. ఈ ఏడాది కూడా హోరా హోరీగా లడ్డూ వేలం పాట సాగింది. రూ.51,77,777కు ధర పలికింది. ఈ ఏడాది లడ్డూను గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత కైవసం చేసుకున్నారు. ఆయన ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామ వాసి. గత సంవత్సరం రూ.29 లక్షలకు మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూ ధర పలికింది. గణేష్ నిమజ్జనాలకు బేబీ పాండ్స్ ఏర్పాటుమరోవైపు.. హైదరాబాద్‌లో గణేష్ మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ భారీ ఏర్పాట్లు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు సిద్ధం చేసింది. నగర వ్యాప్తంగా 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లు ఏర్పాటు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ ఫోకస్ లైట్లు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేసింది. మూడు విడతల్లో 4వేల మందితో హుస్సేన్ సాగర్ చుట్టూ పక్కల ప్రాంతాల్లో పరిశుభ్ర పనులను జీహెచ్ఎంసీ చేపట్టింది. నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా, ఎన్టీఆర్ మార్గ్ వైపు మాత్రమే గణేష్ విగ్రహాల నిమజ్జనాలను పోలీసులు అనుమతిస్తున్నారు. ఐదు ఫీట్లలోపు విగ్రహాలను నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ వద్ద ఏర్పాటు చేసిన బేబీ పాండ్స్‌లో నిమజ్జనం చేయాలని అధికారులు చెబుతున్నారు. ట్యాంక్ బండ్‌పై చివరిరోజు మాత్రమే నిమజ్జనాలకు అనుమతి ఇచ్చారు. హెచ్ఎండిఏ, పోలీసులు, ఇతర శాఖలతో కలిసి జీహెచ్ఎంసీ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు.

# సంగారెడ్డిలో మంత్రి దామోదర్ రేషన్ కార్డుల పంపిణీ



**సంగారెడ్డి :** పేదల సంక్షేమానికే ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ రోజు సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులు పంపిణీ, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా% ఇప్పటివరకు జిల్లాలో 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీచేసినట్లు తెలిపారు. పేదలకు ఇందిరమ్మ గృహ కేటాయింపులు కూడా త్వరలో వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం సంగారెడ్డి చౌరస్తా లో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి ,టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంగారెడ్డి మండలానికి సంబంధించి 15 మంది లబ్ధిదారులకు, సదాశివపేట మండలానికి 75 మంది లబ్ధిదారులకు కొండాపూర్ లో 17 మంది లబ్ధిదారులకు, కంది మండలానికి సంబంధించి ఆరుగురికి కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. షాదీ ముబారక్ పథకంలో భాగంగా నియోజకవర్గంలోని 123 మంది లబ్ధిదారులకు రూ .1 కోటి 23 లక్షల 14 వేల 277 రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. సంగారెడ్డి మండలంలో 46 మంది లబ్ధిదారులకు, సదాశివపేట మండలంలో 64 మంది లబ్ధిదారులకు కొండాపూర్ లో తొమ్మిది మందికి కంది మండలంలో నలుగురికి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినట్లు వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. రేషన్ కార్డులో పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.

# హైకోర్టు సూచన



**హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. కానీ క్షేత్రస్థాయిలో విద్యార్థులకు సురక్షిత భోజనం అందడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై హైకోర్టు ఒకరు ఎందుకు మధ్యాహ్న భోజనంతింటే బాగుంటుంది కదా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తే శుభ్రమైన, నాణ్యమైన సురక్షిత భోజనం అందే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది. జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్మార్గదర్శకాల ప్రకారం పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడాన్ని సవాలు చేస్తూ కె.అఖిల? శ్రీగురుతేజ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్? తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్? వాదనలు వినిపించారు.

# త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో నిర్బంధాలా




**హైదరాబాద్ :** త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు నిర్బంధం కొనసాగుతోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవీ ప్రసాద్ మండిపడ్డారు. సీఎం పర్యటనలకు వెళ్తే చాలు.. బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దేవీ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి పర్యటనకు సీఎం వెళ్తున్నారంటే మా నేతలు గంప గోవర్ధన్, జాజుల సురేందర్ తదితరులను హౌజ్ అరెస్ట్ చేశారు. వారిని తక్షణమే విడుదల చేయాలి. ప్రజా సంక్షేమం గురించి అడిగితే అరెస్టులు చేస్తారా..? సీఎం పర్యటనలు చేస్తే అరెస్టులు చేస్తారు.. మేము ఆందోళన చేసినా అరెస్టు చేస్తారు. ఇదేనా ప్రజా పాలనా..? అని దేవీ ప్రసాద్ నిలదీశారు. కేసీఆర్ స్టిక్కర్ పెట్టుకున్నందుకు ఓయూలో విద్యార్థి నాయకుడి కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు లేకుండానే ఓయూ వస్తా అని చెప్పిన సీఎం ఈ రోజు కామారెడ్డిలో పోలీసులతో మా నేతలను ఎందుకు అరెస్టు చేయిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులను కూడా సీఎం జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చేదాకా బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుంది. తెలంగాణలో టీడీపీ అద్భుత పార్టీ అని రేవంత్ రెడ్డి మరోసారి గుర్తుకు తెస్తున్నారు. మరి టీడీపీ అద్భుత పార్టీ అయితే ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో ఎందుకు చేరావు రేవంత్ రెడ్డి..? టీడీపీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేకత మీద కదా..? కాంగ్రెస్ పార్టీలో ఉండి టీడీపీ గొప్పతనం గురించి మాట్లాడతావా..? కాంగ్రెస్ శ్రేణులు సీఎం వైఖరి గురించి ఆలోచించుకోవాలి అని దేవీ ప్రసాద్ సూచించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములా రేవంత్ కాంగ్రెస్‌లో చేరారు. సబ్బండ వర్ణాల సంక్షేమం పక్కన పెట్టి సీఎం రేవంత్ నేరపూరిత పాలన కొనసాగిస్తున్నారు. జై తెలంగాణ స్పృహ రేవంత్‌కు లేదు కనుక తెలంగాణ వ్యతిరేక పాలన చేస్తున్నరు. ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరడం లేదు. సిబిఐ విషయంలో రేవంత్ అపుడు చెప్పింది ఏమిటీ..? ఇపుడు చేసింది ఏమిటీ..? కాళేశ్వరం విచారణను రేవంత్ ఢిల్లీ కాళ్ళ దగ్గర పెట్టాడు. అన్ని అంశాల్లో సీఎం రేవంత్ రెడ్డివి ద్వంద్వ ప్రమాణాలే. అన్నింటిని బీఆర్ఎస్ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలుస్తుందని దేవీ ప్రసాద్ స్పష్టం చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు



**నార్నూర్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టారిత్యా చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని నార్నూర్ ఎస్సై అఖిల్ హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. పెండింగ్ ఫైన్లను చెల్లించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహన చోదకులకు సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణలో పెరగనున్న భూముల ధరలు సీఎం రేవంత్ కీలక నిర్ణయం



**హైదరాబాద్:** తెలంగాణలో భూముల ధరలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువను సవరించడానికి సర్కార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఔటర్ రింగ్ రోడ్ లోపల, వెలుపల ఉన్న 20 మున్సిపల్ కార్పొరేషన్లు, ఏడు కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రమే మార్కెట్ విలువ సవరణకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్రమంతటా భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 144 సబ్-రిజిస్ట్రార్ల పరిధిలో భూముల మార్కెట్ విలువలను సవరించడానికి స్టాంపుల శాఖ కొత్త ప్రతిపాదనలను రూపొందిస్తోంది. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడం. కేవలం లోపల, వెలుపల సవరణ చేపడితే ప్రభుత్వానికి దాదాపు రూ. 2 వేల కోట్లు అదనపు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ విలువ సవరణ చేపడితే ఈ ఆదాయం రూ. 4 వేల కోట్లకు పైగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాంతాల వారీగా మార్కెట్ విలువలో మార్పులుఅధికారులు ప్రస్తుతం ఏయే ప్రాంతాల్లో మార్కెట్ విలువను పెంచాలి, ఎక్కడ తగ్గించాలి అనే దానిపై కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు దాని చుట్టుపక్కల జిల్లాల్లో బహిరంగ మార్కెట్ విలువ ఎక్కువగా ఉన్నచోట రిజిస్ట్రేషన్ల విలువను పెంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇక్కడ వాస్తవ విక్రయ ధరలు, రిజిస్ట్రేషన్ ధరల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ వంటి కొన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ధారించిన మార్కెట్ విలువ కన్నా బహిరంగ మార్కెట్ విలువ తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగించాలనే అభిప్రాయం ఉంది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లపై 7.5% ఛార్జీ వసూలు చేస్తున్నారు. ఈ ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. అయితే మార్కెట్ విలువ సవరణ ద్వారానే ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం సమకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువ సవరణ ప్రక్రియను అమలు చేయడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. అదనపు కలెక్టర్ల నేతృత్వంలోని మదింపు కమిటీలు ఇప్పటికే గత ప్రతిపాదనలపై సమావేశాలు నిర్వహించి కొలిక్కి తెచ్చినప్పటికీ ఇప్పుడు కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా కసరత్తు చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో మరింత పారదర్శకత వస్తుందని, అక్రమ లావాదేవీలకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు.

## పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు ప్రభుత్వ భద్రత



**పిఠాపురం:** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు ప్రభుత్వం భద్రత కల్పించింది. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబును మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో పలు విషయాలపై చర్చించారు. సీఎం చంద్రబాబును కలిసిన తర్వాత.. ఏపీ ప్రభుత్వం వర్మకు వ్యక్తిగత భద్రత కోసం ఇద్దరు గన్‌మెన్లను కేటాయించింది. వర్మకు క్యాబినెట్ హోదా పదవి కోసం 2024 ఎన్నికల తర్వాత నుంచి అనుచరులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు గన్‌మెన్ల కేటాయింపుతో వర్మకు క్యాబినెట్ హోదా పదవి ప్రకటిస్తారని ప్రచారం జరుగుతోంది.కాగా.. గతంలో ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ఆయన అనుచరులు అనుకున్నారు.. అయినా.. సమీకరణాల వల్ల ఆయనకు పదవి వరించలేదు.. ఆ తర్వాత కీలక బాధ్యతలు దక్కుతాయని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే.. వర్మకు ఇద్దరు గన్‌మెన్లను కేటాయించడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు కీలక పదవి దక్కబోతుందని ప్రచారం జరుగుతోంది.. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## ఆ జిల్లాలో 9 బార్లకు రీ నోటిఫికేషన్



**అనంతపురం:** జిల్లాలో 9 బార్లకు రీ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురంలో -3, గుంతకల్లు-2, తాడిపత్రి, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గంలో ఒకటి చొప్పున బార్లు ఉన్నాయన్నారు. 2025-28 నూతన బార్ పాలసీలో భాగంగా గతంలో లాటరీ నిర్వహించగా జిల్లాలో మిగిలిపోయిన ఈ 9 బార్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిందన్నారు. ఈనెల 14న సాయంత్రం 6 గంటల వరకూ ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. 15న ఎక్సైజ్ ఈఎస్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా లాటరీ తీస్తామన్నారు.

## కాణిపాకం వినాయకుడికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ చైర్మన్



**తిరుపతి :** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం టీటీడీ తరుపున చైర్మన్ బీఆర్ నాయుడు ( పట్టువస్త్రాలు సమర్పించారు. కాణిపాకంలో తిరుకల్యాణం సందర్భంగా టీటీడీ ప్రతి ఏడాది పట్టువస్త్రాలు సమర్పిం చడం ఆనవాయితీగా వస్తోంది. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న చైర్మన్ కు ఆలయ ఈవో పెంచెల కిషోర్ కుమార్, ఏఈవో రవీంద్ర బాబు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అనంతరం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షిణం చేసి గర్భాలయంలో స్వామివారికి వస్త్ర సమర్పణ చేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్‌చార్జి గురురాజ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ సులభతరం ప్రజల్లో వ్యక్తమవుతున్న హర్షం



**మచిలీపట్నం, సెప్టెంబర్ 04:** నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు.బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బిజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటుందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు.అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## సుగాలి ప్రీతి కేసుపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం




**అమరావతి, సెప్టెంబర్ 04:** సుగాలి ప్రీతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుగాలి ప్రీతి కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో విచారణ జరపాలని ఆ సంస్థ డైరెక్టర్‌కు లేఖ రాయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రోజే సీబీఐకి ఆ లేఖ రాయాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా విషయంలో మన వద్ద నిల్వలు ఉండి కూడా రైతులకు అడ్జస్ట్ చేయలేక పోతున్నామన్నారు.ప్రస్తుతం యూరియాను అన్ని ప్రాంతాలకు పంపుతున్నారని పేర్కొన్నారు. మన వద్ద యూరియా ఉంది.. కానీ ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారంపై దృష్టి పెట్టి.. దానిని కంట్రోల్ చేయాలని సీఎం ఆదేశించారు. సోషల్ మీడియా అడ్మిన్‌కు బాధ్యత ఉండే విధంగా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. యూరియా పంపిణిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు సైతం స్పందించాలని స్పష్టం చేశారు. ఇది మనందరి బాధ్యతగా పరిగణించాలని సూచించారు.కుప్పంలోని కాలువలోకి నీళ్లు రావడం లేదంటూ అసత్య ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా చేశారన్నారు. కానీ అది నిజం కాదని చెప్పారు. ఇది జనం నమ్మే వరకు వెళ్లనివ్వకూడదంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలిపారు. మనం జాగ్రత్తగా ఉంటే.. ఇటువంటి అసత్య ప్రచారాన్ని ముందుగానే గుర్తించి కంట్రోల్ చేయాల్సి ఉందన్నారు.భవనాల క్రమబద్ధీకరణ విషయంలో ఇక ముందు జాగ్రత్త వహించాలన్నారు. ఇష్టం వచ్చినట్టు నిర్మాణాలు చేసి భవనాలు క్రమబద్ధీకరణ చేయమని అడిగితే ఎలా అని సీఎం చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమం సెప్టెంబర్ 10వ తేదీన నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అయితే అందుకోసం మంత్రులతో కమిటీని పార్టీ హైకమాండ్ వేసిన సంగతి తెలిసిందే. మరోవైపు విలేజ్ మార్ట్‌లు రద్దు చేయాలంటూ విద్యా , ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను అంతకుముందు హెూం మంత్రి అనిత కోరిన విషయం విదితమే.2017, ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతి చెందింది. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ ఆమె మృతదేహం కనిపించింది. దీంతో సుగాలీ ప్రీతి ఆత్మహత్య ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును సీబీఐకి అప్పగించారు. కానీ దర్యాప్తు మాత్రం ముందుకు సాగలేదు. దాంతో ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తామని కూటమి నేతలు గతంలో సుగాలి ప్రీతి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రీతి కేసును మరోసారి సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

## 22 నుంచి దసరా ఉత్సవాలు.. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు: మంత్రి ఆనం



**విజయవాడ, సెప్టెంబర్ 04:** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 11 రోజుల పాటు 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఇంద్రకీలాద్రి దిగువనున్న జమ్మిదొడ్డిలోని దుర్గ గుడి ఈవో కార్యాలయంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా త్వరలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వారి సలహాలు, సూచనలతో భక్తులు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్, దుర్గ గుడి ఈవో శీను నాయక్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.దసరా నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. వివిధ రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి రానునా న్నరు. అలా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

## నాకు పదవులు ముఖ్యం కాదు



**గుడివాడ:** బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అంతర్జాతీయ వైద్య సేవలు అందిస్తున్నామని సినీ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. తన సంతోషాన్ని గ్రామస్తులతో పంచుకోవాలని నిమ్మకూరుకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఎక్కడ ఉన్నా తెలుగు వారంతా ఒక్కటే అన్నది తన తండ్రి ఎన్టీఆర్ భావన అని.. తన ఆలోచన కూడా అదేనని నొక్కిచెప్పారు నందమూరి బాలకృష్ణ.దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్వగ్రామం నిమ్మకూరులో నందమూరి బాలకృష్ణ(గురువారం) సందడి చేశారు. ఈ క్రమంలో ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులు అర్పించారు. సినీ ప్రస్థానంలో 50 ఏళ్లు పూర్తిచేసుకుని, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న అనంతరం నిమ్మకూరులో బాలయ్య పర్యటించారు. గార్డ్ ఆఫ్ హానర్‌తో గురుకుల పాఠశాల విద్యార్థులు ఆయనకు స్వాగతం పలికారు. బాలయ్యకు నిమ్మకూరు ఆడపడుచులు మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు వారి సహకారం మరువలేనిది.'పద్మభూషణ్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం నేను అదృష్టంగా భావిస్తున్నా. నా వరుస సినీ విజయాలను.. ప్రజల విజయాలుగా భావిస్తున్నా. పదవులు నాకు ముఖ్యం కాదు... వాటికే నేను అలంకారమన్నది నా భావన. ఈ విజయాలను నా తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నా. తండ్రైన, గురువైన, దేవుడైన నాకు అన్నీ ఎన్టీఆరే. పాత్రలకు ప్రాణం పోస్తూ నటించిన ఎన్టీఆర్ దరిదాపులకు చేరాలన్నదే నా తపన. ఎన్టీఆర్ ఉన్నత స్థితికి రావడానికి... నా తల్లి బసవతారకం చేసిన త్యాగాలు, అందిం చిన సహకారం మరువలేనిది. హిందూపురం ఎమ్మెల్యేగా, రాయలసీమను నా అడ్డాగా భావిస్తా' అని నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. హిందూపురంలో తాగునీటి సమస్య పరిష్కారం.. 'దృఢ సంకల్పం ఉంటే భగీరథులు కావచ్చుని... రాయలసీమకు నీటిని ఇచ్చి సీఎం చంద్రబాబు నిరూపించారు. హిందూపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉంది. నాడు ఎన్టీఆర్, నేడు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సంతరించుకుంది. సందేశం ఉండాలన్న లక్ష్యంతో నేను ప్రతి సినిమా చేస్తున్నా. వరదలతో తెలంగాణ రాష్ట్రంలో చాలామంది నష్టపోయారు. అన్నదాతలు విలవిలలాడుతున్నారు. తెలుగు వారికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా పరస్పరం సహకరించుకుంటూ అండగా ఉండాలి. అపజయాల్లో ప్రాంతాలకు అతీతంగా తోడుగా ఉన్న అభిమానులకు ధన్యవాదాలు. సోషల్ మీడియా వల్ల ప్రపంచం కుదించుకు పోయింది. సోషల్ మీడియాను మంచికి వాడండి... వినాశనా నికి వద్దు. మంచి ఉద్దేశంతో అఖండ- 2 చిత్రం తీశాం. కులాలకు ఆపాదించకుండా హైందవ ధర్మానికి ప్రతిరూపంగా తెరకెక్కించాం' అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

## కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో జగన్‌పై లోకేష్ ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి, సెప్టెంబరు 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో (గురువారం) ఏపీ కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ క్రమంలో మంత్రివర్గ సమావేశానికి ముందు మంత్రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు నారా లోకేష్. డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని ఉద్ఘాటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని ఈ సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు.అన్ని శాఖలతో సమన్వయం..గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను ధీటుగా తిప్పికొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.వైసీపీ నేతలది సంకట స్థితి.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటున్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.


## తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్ అసలేం జరుగుతోంది విషయం ఏంటంటే



**తాడిపత్రి(అనంతపురం):** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నాడనే సమాచారంతో పోలీసులు బుధవారం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నాడని తెలియడంతో జేసీ ప్రభాకర్‌రెడ్డి డీఎస్పీ ఆఫీసు వద్దకు వెళ్లాడని విశ్వసనీయ సమాచారం. కానీ పెద్దారెడ్డి రాలేదని తెలియడంతో ప్రభాకర్ రెడ్డి కూడా అక్కడకు వెళ్లకుండా విరమించుకోవడంతో పోలీ సులు ఊపిరిపీల్చుకు న్నారు.కానీ ఏ క్షణంలో ఏం జరుగుతుం దోనన్న ఆలోచనతో సబ్‌డివిజన్ నుంచి పెద్దఎత్తున పోలీసు బలగాలను రప్పించారు. సబ్‌డివిజన్ తోపాటు పుట్లూరు, యల్ల నూరు మండలాల నుంచి సీఐలు, ఎస్ఐలు హుటాహుటినా డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే మూడురోజుల క్రితం కాకర్ల రంగనాథ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య జరిగిన ఘర్షణకు తలమునకలైన పోలీసులు మరోపక్క పెద్దారెడ్డి రాకతో పోలీసుల్లో నిద్రపట్టలేదు.తిమ్మంపల్లికి చేరుకున్న పెద్దారెడ్డి అనుచరు

లుయల్లనూరు: తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్వగ్రామమైన తిమ్మంపల్లికి బుధవారం తెల్లవారుజా మున ఆయన అనుచరులు చేరుకోవడంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లడానికి బుధవారం ఉదయాన్నే రావాలని తన అనుచరులకు సమాచారం అందిం చారు. అయితే మంగళవారం రాత్రి పోలీసులు జరిపిన చర్చలతో తాడిపత్రికి వెళ్లే కార్యక్రమం వాయిదా వేసుకున్నారు. అయినా బుధవారం ఉదయాన్నే పుట్లూరు, యల్లనూరు మండలాలకు చెందిన ఆయన అనుచరులు తిమ్మంపల్లికి చేరుకున్నారు. దీంతో ఎస్ఐ రామాం జనేయరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బందోబస్తు నిర్వహించారు

# నక్సల్స్ వ్యవస్థ నిర్మూలించే వరకూ విశ్రమించం: అమిత్ షా



**ఛత్తీస్‌గఢ్:** దేశంలో నక్సల్స్ వ్యవస్థను నిర్మూలించే వరకూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశ్రమించదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నక్సల్స్ లొంగిపోతే మంచిదని, లేదంటే వాళ్లని పట్టుకునే లేదా నిర్మూలించే వరకూ ఆగబోమని అమిత్ షా తేల్చి చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని కర్రెగుట్ట కొండపై 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను విజయవంతంగా నిర్వహించినందుకు భద్రతా బలగాలను అమిత్ షా అభినందించారు. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , కోబ్రా బెటాలియన్ల సిబ్బందిని ఆయన సత్కరించారు. భారతదేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు.' ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్' సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని అమిత్ షా వ్యాఖ్యానించారు. అడుగడుగునా వేడి, విపరీత వాతావరణ, భౌగోళిక పరిస్థితుల్ని ఎదుర్కొని భద్రతా దళాలు ధైర్యంతో ఆపరేషన్ నిర్వహించి ఒక ప్రధాన నక్సల్ బేస్ క్యాంప్‌ను విజయవంతంగా ధ్వంసం చేశాయని అమిత్ షా కొనియాడారు. కర్రెగుట్ట కొండపై స్థాపించబడిన లెఫ్ట్ వింగ్ తీవ్రవాదుల మెటీరియల్ డంప్, సరఫరా చైన్ ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు,సిబ్బంది ధైర్యంగా ధ్వంసం చేశారని చెప్పారు.పాఠశాలలు, ఆసుపత్రులను మూయించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకోవడం ద్వారా దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో నక్సల్స్ తీవ్ర నష్టం కలిగించారని కేంద్ర హెూం మంత్రి అన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కొనసాగింపు కారణంగా, పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకూ విస్తరించి ఉన్న 6.5 కోట్ల మంది ప్రజల జీవితాల్లో 'కొత్త సూర్యోదయం' వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో తీవ్రంగా గాయపడిన భద్రతా సిబ్బందికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్య మంత్రివిజయ్ కూడాఈప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లలో పని చేయని సీసీటీవీ కెమెరాలు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా ఉన్న పలు పోలీస్ స్టేషన్‌లలో సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవటం లేదంటూ తాజాగా ఓ జాతీయ మీడియాలో కథనం వెలువడింది. ఆ కథనంపై సుప్రీంకోర్టు స్పందించింది. భారత అత్యున్నత న్యాయ స్థానం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. సుమోటో పిల్‌గా విచారణ చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఎనిమిది నెలల్లో ఒక్క రాజస్తాన్‌లోనే 11 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయని బెంచ్‌లోని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహ్తా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సమస్య తీవ్రతను పరిగణలోకి తీసుకుని సుమోటోగా పిల్‌ను స్వీకరించినట్లు తెలిపారు. 2020లోనే కీలక ఆదేశాలు..పోలీస్ స్టేషన్‌లలో సీసీటీవీ కెమెరాలు తప్పని సరిగా ఉండాలని 2020లోనే సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నైట్ విజన్, ఆడియో రికార్డింగ్ ఉన్న సీసీటీవీ కెమెరాలను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. సీసీటీవీ ఫుటేజీ రికార్డులను కనీసం 18 నెలల పాటు భద్రపరచాలని తెలిపింది. కస్టోడియల్ వేధింపులు, మరణా లకు సంబంధించిన దర్యాప్తు సమయంలో ఆ సీసీటీవీ కెమెరాల రికార్డులు అందుబాటులో ఉండేలా గా చూసుకోవాలని పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పోలీస్ స్టేషన్‌లలో సీసీటీవీ కెమెరాల బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే.జాతీయ మీడియా కథనం ప్రకారం.. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా దేశ వ్యాప్తంగా ఉన్న చాలా పోలీస్ స్టేషన్‌లు పని చేయని సీసీటీవీ కెమెరాలతోటే కాలం వెల్లదీస్తున్నాయి. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేక దర్యాప్తుకు ఆటంకం ఏర్పడుతోంది. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేకపోవటం, టెక్ని కల్ దర్యాప్తుకు ఆటంకం కలిగిస్తున్నాయని పోలీస్ ఎజెన్సీలు తరచుగా చెబుతూ ఉన్నాయి.

# బెంగాల్ అసెంబ్లీలో గందరగోళం. టీఎంసీ బీజేపీ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ



**బెంగాల్ :** అసెంబ్లీలో హైడ్రామా చోటు చేసుకుంది. సీఎం మమతా బెనర్జీ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మమత.. అంతేకాకుండా.. మమతకు వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేయడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.. దేశవ్యాప్తంగా బీజేపీ ఓట్ల దొంగతనం చేస్తోందని మమత బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ ఓట్ల దొంగ అని సభలో సీఎం మమత నినాదాలు చేయడం సంచలనం రేపింది. విపక్ష నేత సువేందు అధికారి ప్రసంగాన్ని అడ్డుకోవాలని టీఎంసీ ఎమ్మెల్యేలకు సూచించారు. ఓటమి భయం తోనే బీజేపీ నేతలు సభలో గొడవలు చేస్తున్నారని అన్నారు మమత . బీజేపీ నేతలు దొంగలు మాత్రమే కాదు.. బందిపోట్లు అని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.అసెంబ్లీలో లోపల టీఎంసీ , బీజేపీ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ చెలరేగింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయితే కొంతమంది ఎమ్మెల్యేలు బాటిళ్లు విసరడంతో గొడవ మరింత ముదిరింది.ఈ నేపథ్యంలో స్పీకర్ ఐదుగురు బీజేపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. గొడవలో కొంతమంది ఎమ్మెల్యేలకు గాయాలయ్యాయి..

# తేల్చిచెప్పేశారు.. విదేశీ మత ప్రచారాలు నిషిద్ధం



**బెంగళూరు:** బెంగళూరు ప్యాలెస్ గ్రౌండ్స్‌లో ఈనెల 5, 6 తేదీలలో జరిగే అంతర్జాతీయ మిలాద్–ఉన్–నబి సమ్మేళనంలో విదేశీ ధర్మగురువులు భారత్‌లో ధార్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించడం, మత ప్రచారాలు చేయడం నిషేధంగా ఉందని హెూం మంత్రి పరమేశ్వర్‌స్పష్టత ఇచ్చారు. గురువారం నగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్యాలెస్ మైదానంలో మిలాద్–ఉన్–నబి సమ్మేళనానికి భారత గ్రాండ్ ముక్తిషేక్ అబూబకర్ అహ్మద్ ముస్లియార్‌తోపాటు యెమెన్ సూఫీసంత్ హబీబ్ ఉమర్‌లను ఆహ్వానించారు.ఈ మేరకు విదేశీ ధర్మగురువులు ఇక్కడ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించరాదని, ఇది వీసా నియమాలకు ఉల్లంఘన కానుందని నిర్వాహకులకు సూచించామన్నారు. భారతదేశ చట్టాలకు అనుగుణంగా విదేశీ ధర్మ గురువులు ప్రచారాలు చేయరాదన్నారు. వారిని ఆహ్వానించి ఉండవచ్చునని, నిబంధనలు ఉల్లంఘించేలా వ్యవహరించరాదన్నారు. విదేశీ ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం (ఎఫ్ఆర్ఆర్ఓ) కార్యక్రమాన్ని పర్యవేక్షించనుందన్నారు.

# చిక్కుప్రశ్నగా చిరాగ్- అసెంబ్లీ సీట్ల కోసం కేంద్రమంత్రి పంతం- ఒంటరిపోరుకూ సిద్ధమనే సంకేతాలు



**బిహార్:** ఎన్నికల సంగ్రామంలో ముఖాముఖిగా తలపడేందుకు అధికార ఎన్‌డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమి రెడీ అయ్యాయి. ఓ వైపు విపక్షాలను ఎదుర్కొంటూనే, మరోవైపు తమ కూటమిలోని పార్టీల మధ్య సాఫీగా సీట్ల పంపకాలు చేయడంపై ఎన్‌డీఏ ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో ఒక మిత్రపక్ష పార్టీ అధినేత ఎన్‌డీఏ కూటమికి చిక్కుప్రశ్నగా మారారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన 5 స్థానాల్లోనూ గెల్చిన తన పార్టీ (లోక్ జనశక్తి పార్టీ - ఎల్‌జేపీ)కి ఈసారి వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ సీట్లను ఇవ్వాలని కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ డిమాండ్ చేస్తున్నారు. లేదంటే 2020 అసెంబ్లీ పోల్స్ తరహాలో ఒంటరిపోరుకూ సిద్ధమనే సంకేతాలు ఇస్తున్నారు. దీనిపై ఎన్‌డీఏ కూటమి దిక్సూచి బీజేపీ ఎలా స్పందించబోతోంది? సీట్ల సర్దుబాటు వ్యవహారంలో జేడీయూ అధినేత నీతీశ్‌ను నొప్పించకుండా, చిరాగ్ పాశ్వాన్‌ను మెప్పించేందుకు ఏం చేయనుంది? ఈ కథనంలో చూద్దాం.సీఎం రేసులో ఉన్నారాఈసారి జరిగే బిహార్ అసెంబ్లీ పోల్స్‌ను ఎల్‌జేపీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక నుంచి రాష్ట్ర రాజకీయాలపైనే తన ఫోకస్ ఉంటుందని ఆయన పలుమార్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. 'బిహార్ ఫస్ట్, బిహారీ ఫస్ట్' అంటూ చిరాగ్ పాశ్వాన్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలతో మమేకం అయ్యారు. 'చిరాగ్ కా చౌపల్' వంటి కార్యక్రమాలతో బిహార్‌లో తానూ బలమైన రాజకీయ శక్తినే అనే సందేశాన్ని రాజకీయ వర్గాల్లోకి పంపారు. ప్రస్తుతం కేంద్రంలో, బిహార్‌లో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమిలో జేడీయూ అధినేత, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ చక్రం తిప్పుతున్నారు. అటువంటి నీతీశ్ పాలనా విధానాలపైనా బహిరంగ విమర్శలు చేసిన నైజం చిరాగ్ పాశ్వాన్ సొంతం. బిహార్‌లో శాంతిభద్రతల నిర్వహణలో నీతీశ్ సర్కారు విఫలమైందని ఇటీవలే ఎంత ముఖ్యమో, చిరాగ్ పాశ్వాన్ అంతే ముఖ్యం. అందుకే చిరాగ్ విమర్శలపై అప్పట్లో బీజేపీ ఆచితూచి స్పందించింది. చిరాగ్ పాశ్వాన్ ఎన్నడూ సీఎం పదవి కావాలనే కోరికను బహిరంగంగా వ్యక్తం సీట్లు అడుగుతున్న చిరాగ్- 25 ఇస్తామంటున్న బీజేపీలోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ) అధినేత, మాజీ కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ 2020 సంవత్సరం అక్టోబరు 8న కన్నుమూశారు. అనంతరం రాంవిలాస్ పాశ్వాన్ మరణం తర్వాత 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అవిభక్త ఎల్‌జేపీ ఒంటరిగా 134 స్థానాల్లో పోటీ చేసింది. అయితే ఒకే ఒక అసెంబ్లీ సీటును గెల్చుకుంది. కానీ 9 సీట్లలో రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 5.6 శాతానికిపైగా ఓట్లను సాధించి ఎన్‌డీఏ కూటమికి నష్టాన్ని కలిగించింది. ఆ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ సీట్లకుగానూ 115 స్థానాల్లో ఓట్లను సాధించింది. అందుకే ఇటీవలే సీట్ల పంపకాల చర్చల సందర్భంగా తన పార్టీకి 40 అసెంబ్లీ సీట్లను చిరాగ్ పాశ్వాన్ డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే 25 సీట్లే ఇవ్వగలమని బీజేపీ పెద్దలు ఆయనకు చెప్పారట. అయినా ఊరుకోకుండా సీట్ల కోసం చిరాగ్ బేరసారాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆర్ఎస్ఎస్ చీఫ్‌తో వసుంధర రాజే రహస్య సమావేశం



**జైపూర్:** రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్‌తో రహస్యంగా సమావేశమయ్యారు. ఈ ప్రత్యేక భేటీ సుమారు 20 నిమిషాలు కొనసాగింది. జోధ్‌పూర్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్న బీజేపీ సీనియర్ నాయకురాలు వసుంధర రాజే, గురువారం రామ్‌డియోరా మందిరానికి వెళుతూ లాల్ సాగర్ ప్రాంతంలోని ఆదర్శ్ విద్యా మందిర్‌లో మోహన్ భగవత్‌ను కలిశారు. వారిద్దరి ప్రత్యేక సమావేశం సుమారు 20 నిమిషాలు కొనసాగింది. ఆమె సన్నిహితులు, పార్టీ నేతలు ఎవరూ కూడా సమావేశ గదిలో లేరు.కాగా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో వసుంధర రాజే ఏం చర్చించారు, ఏం మాట్లాడారు అన్నది తెలియలేదు. అయితే కొంత కాలంగా బీజేపీ కార్యకలాపాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆకస్మికంగా మోహన్ భగవత్‌ను ప్రత్యేకంగా కలుసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది.అనంతరం జోధ్‌పూర్‌లోని రెండు పుణ్యక్షేత్రాలైన సురాసాగర్‌లోని బడా రామద్వారా, రైకా బాగ్‌లోని జుగల్‌జోడి ఆలయాన్ని వసుంధర రాజే సందర్శించారు. సేనాచార్య అచలానంద గిరి మహారాజ్‌ను ఆమె కలిశారు. అలాగే పోఖ్రాన్ సమీపంలోని రామ్‌డియోరా మందిరాన్ని కూడా వసుంధర రాజే సందర్శించారు.

# వరద సంక్షోభానికి కారణం అక్రమ చెట్ల నరికివేతే



**న్యూఢిల్లీ:** ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాలలో వరదలు విధ్వంసం సృష్టించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటంతో పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. ఈ పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీంకోర్టు ప్రకృతి విపత్తులపై ఆందోళన వ్యక్తం చేసింది. కొండప్రాంతాల్లో అక్రమంగా చెట్లు నరికేయడం వల్లే ఇంతటి స్థాయిలో వరదలు విరుచుకుపడ్డాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లో వరదల వల్ల పెద్ద సంఖ్యలో కలప దుంగలు కొట్టుకుపోతున్న వీడియోలను ప్రస్తావిస్తూ.. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని.. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది.కొండ ప్రాంతాల్లో పర్యావరణ క్షీణతపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సీజెఐ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తరభారతంలో నమోదవుతున్న వరస విపత్తులపై ఆందోళన వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఇలా వ్యాఖ్యానించారు, 'ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లలో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు మనం చూశాం. మీడియాలో వస్తున్న అనేక కథనాలు, వీడియోల్లో వరద నీటి ప్రవాహంతో పాటుగా పెద్ద ఎత్తున్న కలపదుంగలు కొట్టుకొచ్చాయి. ఆ ప్రాంతాల్లో చెట్లను విస్తృతంగా నరికివేయడం వల్లే ఇదంతా జరిగినట్లు కనిపిస్తోందని' అన్నారు.ఈ అంశంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన సుప్రీం కోర్టు దీనిని తీవ్రమైన సమస్యగా అభివర్ణించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా, వరద నీటిలో తేలుతున్న చెట్ల దుంగల వీడియోలను పరిశీలించి మూలకారణాలపై నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

# బతకాలంటే ఐదు బిలియన్లు ఇవ్వు జడ్జికి బెదిరింపు లేఖ



**భోపాల్:** మహిళా న్యాయమూర్తికి బెదిరింపు లేఖ అందింది. బతికి ఉండాలంటే ఐదు బిలియన్లు (రూ.500 కోట్లు) ఇవ్వాలని అందులో పేర్కొన్నారు.బందిపోటు నాయకుడు హనుమాన్ ముఠా సభ్యుడి పేరుతో అందిన స్పీడ్ పోస్ట్ కలకలం రేపింది. మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తియోంథార్‌లోని మొదటి సివిల్ జడ్జి మోహినీ భడోరియాకు ఒక స్పీడ్ పోస్ట్ అందింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నుంచి పంపిన అందులో బెదిరింపు లేఖ ఉన్నది. 'నువ్వు బతికి ఉండాలనుకుంటే ఐదు బిలియన్లు (రూ.500 కోట్లు) చెల్లించాలి. సెప్టెంబర్ 1న సాయంత్రం 7:45 గంటలకు ఉత్తరప్రదేశ్‌లోని బద్‌గడ్ అడవిలో ఆ డబ్బు అందజేయాలి. దీనిని విస్మరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి' అని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు. గతంలో మధ్య భారత్‌ను తారెత్తించిన చంబల్ బందిపోటు నాయకుడు 'హనుమాన్ ముఠా'కు విధేయుడిగా పేర్కొన్న వ్యక్తి సంతకం ఉన్నది.కాగా, జడ్జీకి అందిన ఈ బెదిరింపు లేఖ కోర్టులో కలకలం రేపింది. ఇది చూసి న్యాయమూర్తి మోహినీ భడోరియా షాకయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ వివేక్ సింగ్ వెంటనే స్పందించారు. దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాకు చెందిన ఒక అనుమానితుడిని గుర్తించారు. అతడ్ని అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను పంపారు. అలాగే రేవాలోని కోర్టులు, న్యాయమూర్తుల భద్రతను కట్టుదిట్టం చేశారు.

# భారత్ దాడిలో దెబ్బతిన్న నూర్‌ఖాన్‌బేస్‌లో పునర్నిర్మాణ పనులు చేపడుతున్న పాక్




**పహల్గాం:** ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో పాక్‌కు చావు దెబ్బ తగిలింది. దాయాదికి చెందిన కీలక ఎయిర్‌బేస్‌లు ధ్వంసమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న ఆ ఎయిర్‌బేస్‌లను పాక్ ఇప్పుడు పునర్నిర్మిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం జరిపిన దాడుల్లో ధ్వంసమైన నూర్‌ఖాన్ ఎయిర్ బేస్ లో దాయాది పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్స్ ఉన్న రావల్పిండిలో ఈ ఎయిర్‌బేస్ ఉంది. అంతేకాదు దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అందుకే ఈ ఎయిర్‌బేస్ రాజకీయంగా, సైనిక పరంగా ఎంతో సున్నితమైందిగా చెప్తారు. అన్ని ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లకు ఈ వైమానిక స్థావరమే అడ్డా. ప్రధాని సహా వీఐపీల ప్రైవేట్ జెట్లు ఇక్కడి నుంచే ప్రయాణిస్తాయి.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మే 7వ తేదీన మెరుపు దాడులు చేసింది. భారత్ దాడిలో ఉగ్రస్థావరాలు నేలమట్టమయ్యాయి. ఎప్పటినుంచో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్.. ఈ చర్యతో రగిలిపోయింది. భారత్‌ను దొంగదెబ్బ తీయడానికి సరిహద్దు ప్రాంతాలపై కాల్పులు, దాడులకు తెగబడింది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల్లోని సైనిక స్థావరాలు, జనావాసాలపై వరుసగా డ్రోన్ దాడులకు పాల్పడింది. సరిహద్దుల్లో శతఘ్నులతో విరుచుకుపడింది. దీంతో పాక్ దాడులను తిప్పికొట్టిన భారత త్రివిధ దళాలు.. దాయాది దేశంలోని పలు వైమానిక, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులను ప్రారంభించాయి. ఈ దాడుల్లో ఇస్లామాబాద్, రావల్పిండి, కరాచీ తో పాటు దక్షిణ పంజాబ్, లాహెూర్, సియాల్‌కోట్‌కు సమీపం లోని దాదాపు ఎనిమిది పాక్ ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి.

# వేడిని తగ్గించి షుగర్, బీపిలను కంట్రోల్ చేసే పెసలు, ఎలా తినాలంటే

ఎండాకాలం వచ్చిందంటే చాలు పెసరపప్పు, పెసరపప్పు చారు, పెసరెట్టు ఇలా చాలా రకాలుగా పెసలని వాడతారు. దీనికి కారణం వీటిలోని గుణాల కారణంగా వీటిని తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. వీటిని మనం తినడం వల్ల ఎండాకాలంలో వచ్చే వేడిని తగ్గించుకోవచ్చు. దీనికోసం పెసలని ఎలా అయినా తినొచ్చు. అయితే, ముఖ్యంగా వీటిని ఉడికించి తింటే మరికొన్ని అద్భుత లాభాలు న్నాయి. పెసలని ప్లాంట్ బేస్డ్ ప్రోటీని చెప్పొచ్చు. ఇందులో ఎన్నో అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటిలోని ప్రోటీన్స్, విటమిన్స్ ఎ, సిలు, బాడీలో ఇమ్యూనిటీని పెంచుతాయి. అంతేకాకుండా ఇందులో ఐరన్, వీటితో పాటు జింక్ కూడా ఉంటుంది. ఇన్ని లాభాలున్న ఈ పెసలని ఉడికించి ఉదయాన్నే తింటే చాలా లాభాలు ఉంటాయి.



**హైబీపి తగ్గేందుకు**

హైపీబి ఉన్నవారికి పెసలు చాలా మంచివి. రెగ్యులర్‌గా పెసలని ఏదో రకంగా తీసుకుంటే బ్లడ్ ప్రెజర్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇందులోని విటమిన్స్ హార్మోన్స్‌ని ప్రేరేపిస్తాయి. దీంతో ఎదిగే పిల్లలకి ఇది మంచి ఆహారమని చెప్పొచ్చు. ఆరోగ్యానికే కాదండి అందానికి కూడా చాలా బాగా పనిచేస్తాయి. పెసల్ని రెగ్యులర్‌గా తింటే యవ్వనంగా కనిపిస్తారు. ఇందులోని కాపర్ చర్మంపై ముడతల్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌ని నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, కొల్లాజెన్ ప్రొడక్షన్‌ని త్గిస్తాయి.

**రక్తప్రసరణజి**

పెసలలో ఎక్కువగా ఐరన్ ఉంటుంది. వీటిని తినడం వల్ల రక్తం పెరిగి రక్త సరఫరా సరిగా ఉంటుంది. అంతేకాకుండా ఇందులోని ఐరన్ శరీరంలోని అవయవాలకి ఆక్సీజన్‌ని సమృద్ధిగా అందిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా పెసలని డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది.

**షుగర్ కంట్రోల్ అయ్యేందుకు**

పెసలలో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీ ఇన్సులిన్‌ని తగ్గిస్తుంది. అదే విధంగా బ్లడ్ గ్లూకోజ్, ఫ్యాట్ లెవల్స్‌ని కూడా తగ్గిస్తుంది. ఈ కారణం వల్లే బరువు కూడా ఈజీగా తగ్గుతారు. షుగర్ వంటి సమస్యలతో బాధపడేవారు రెగ్యులర్‌గా పెసలని వారి డైట్‌లో యాడ్ చేసుకోండి.

**జీర్ణ వ్యవస్థకి**

పెసలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ హెల్దీగా మారుతుంది. మలబద్ధకంగా, అజీర్ణం, బ్లోటింగ్ వంటిసమస్యలన్నీ తగ్గుతాయి. దీనికోసం రెగ్యులర్‌గా పెసలని తీసుకోవాలి. అంతేకాకుండా, పెసలని తినడం వల్ల బ్రెయిన్ హెల్తీగా మారుతుంది. న్యూరల్ హెల్త్ మెరుగ్గా మారుతుంది.

**మజిల్స్ పెరిగేందుకు**

జిమ్ చేసేవారు మజిల్స్ పెరగాలని చాలా కసరత్తులు చేస్తారు. రకరకాల ఫుడ్స్ తీసుకుంటారు. ఎన్నెన్నో ఎక్సర్‌సైజెస్ చేస్తారు. ప్రోటీన్ షేక్స్ వంటివి తీసుకుంటారు. వాటి బదులు పెసలని హ్యాపీగా తీసుకోవచ్చు. దీని వల్ల కూడా మజిల్స్ పెరుగుతాయి. జిమ్ చేసేవారు మాత్రమే కాదు, మజిల్స్, మజిల్ పవర్ పెంచుకోవాలనుకునేవారు ఈ పెసలని రెగ్యులర్‌గా వారి డైట్‌లో చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీంతో పాటు ఇందులో కాల్షియం ఉంటుంది. దీంతో ఎముకలు కూడా బలంగా మారతాయి.

**ఎలా తినాలంటే**

ఉదయాన్నే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ తినడం చాలా మంచిది. వీటిని తినడం వల్ల మనకి ఎన్నో పోషకాలు అందుతాయి. పెసలని మనం మొలకల్లా చేసి తినొచ్చు. లేదా మనం ఉడికించి తినొచ్చు. దీని వల్ల మంచి ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందుతుంది. రోజంతా యాక్టివ్‌గా తింటారు. పైగా, ప్రోటీన్, ఫైబర్ బాడీకి అందాల్సిన పోషకాలు. దీని వల్ల చాలానే లాభాలు ఉంటా యి. అయితే, మనం పచ్చి మొలకల బదులు వీటిని ఉడికించి తింటే ఫుడ్ పాయిజ నింగ్ వంటి సమస్యలు అయ్యే అవకాశం తక్కు వగా ఉంటుంది. వీటిని చక్కగా మనం రోజూ డైట్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెసరపప్పు చారు, పెసరపప్పు పులగం, పెసరపప్పు హల్వా, పెస రపప్పు పొంగల్ అబ్బో ఇలా చాలా రకాలుగా చేయొచ్చు.

# రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..?

రోజూ మీరు చేసే ఈ తప్పులే మీకు త్వరగా వృద్ధాప్యం వచ్చేలా చేస్తాయని మీకు తెలుసా..? వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. ముఖంపై ఎక్కువగా ముడతలు వస్తుంటాయి. దీంతో చాలా మంది హైరానా పడుతుంటారు. త్వరగా వయస్సు వచ్చేసిందని ఫీలవుతుంటారు. 50 ఏళ్లు నిండితే చర్మం ముడతలు పడితే ఫర్వాలేదు. కానీ కొందరికి చిన్న వయస్సులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. అయితే నిజానికి మనం రోజూ పాటించే జీవనశైలి, తీసుకునే ఆహారాలే మనకు ఇలాంటి సమస్యలను తెచ్చి పెడతాయి. ముఖ్యంగా మనం రోజూ చేసే కొన్ని రకాల పనుల వల్లే మనకు త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. అయితే ఎందుకు ఇలా జరుగుందో తెలుసుకుంటే ముందుగానే సమస్యను నివారించవచ్చు. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చూసుకోవచ్చు.

**ఒత్తిడి..**

ప్రస్తుతం చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మనకు వస్తున్న అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం ఒత్తిడే అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి అధికంగా ఉంటే శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇది మన ఆరోగ్యంపై నెగెటివ్‌గా ప్రభావం చూపే హార్మోన్. దీంతో వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. కనుక ఒత్తిడి లేని జీవితం గడపాలి. అందుకు గాను యోగా, మెడిటేషన్ చేయాలి. రోజూ పచ్చని ప్రకృతిలో కాసేపు గడపాలి. మీకు ఇష్టమైన సంగీతం కాసేపు వినాలి. పుస్తక పఠనం చేయవచ్చు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే సరదాగా వారితో కాసేపు ఆడుకోండి. మీ ఒత్తిడి మొత్తం మటుమాయం అవుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా చేయవచ్చు.



**నెగెటివ్ ఆలోచనలు..**

కొందరికి ఎల్లప్పుడూ నెగెటివ్ ఆలోచనలే అధికంగా వస్తుంటాయి. రోజూ అన్ని విషయాల్లోనూ నెగెటివ్ ఆలోచనలే చేస్తుంటారు. ఏ పని చేసినా అందులో పాజిటివ్ కోణాన్ని వెదకరు. నెగెటివ్ ఆలోచననే చేస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మీరు ఏ పని చేస్తున్నా రిజల్ట్ పాజిటివ్‌గానే వస్తుందని ఫిక్స్ అవ్వాలి. పాజిటివ్ దృక్పథంతోనే ఉండాలి. దీంతో ఆరోగ్యం మెరుగు పడుతుంది. మీరు ఎంత ఎక్కువ నెగెటివ్ ఆలోచనలు చేస్తే మీకు అంత త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ పాజిటివ్ ఆలోచనలే చేయాలి. అలాగే రోజూ కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోయేలా ప్లాన్ చేసుకోవాలి. నిద్ర సరిగ్గా లేకపోయినా కూడా త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయి. రాత్రి పూట పాలలో తేనె కలిపి తాగినా లేదా పడుకునే ముందు కాసేపు పుస్తకాలను చదివినా ఫలితం ఉంటుంది. చక్కగా నిద్ర పడుతుంది. సరిగ్గా నిద్రపోతే మీ వయస్సును వెనక్కి మళ్లించవచ్చు.

**ఆహారం, ఇతర అంశాలు..**

రోజంతా ఎండలో తిరిగినా కూడా చర్మానికి మంచిది కాదు. రోజుకు కనీసం 20 నిమిషాలు విటమిన్ డి కోసం సూర్యరశ్మిలో ఉండవచ్చు. కానీ అంతకు మించి ఎండలో తిరగరాదు. దీని వల్ల చర్మం త్వరగా ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు వచ్చేస్తాయి. అలాగే ధూమ పానం మానేయాలి. ఇది కూడా త్వరగా వృద్ధా ప్యం వచ్చేలా చేస్తుంది. జంక్ ఫుడ్, నూనె పదార్థాలు కొవ్వు ఆహారం అతిగా తింటున్నా కూడా త్వరగా వృద్ధాప్య చాయలు వస్తాయి. ఇవి చర్మాన్ని త్వరగా నాశనం చేస్తాయి. దీంతో త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. కాబట్టి ఈ ఆహారాలను మానేయాలి. అలాగే మద్యం సేవించ కూడదు. రోజుకు తగినన్ని నీళ్లను కూడా తాగా లి. ఈ విధమైన సూచనలు పాటిస్తే మీ చర్మం పై వచ్చే ముడతలను పోగొట్టవచ్చు. మీ వయస్సును వెనక్కి మళ్లించి యవ్వనంగా కనిపించవచ్చు. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు.

# బాడీలోని యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గేందుకు ఏం తినాలి, ఏం తినకూడదు, లిస్ట్ ఇదే

ఏ సమస్య అయినా మనం తీసుకునే ఫుడ్‌తోనే పెరుగుతుంది. తగ్గుతుంది. అందుకే, సమస్యని తగ్గించేందుకు సరైన ఫుడ్స్ తీసుకోవాలి. అలానే యూరిక్ యాసిడ్ కూడా. మనం సాధారణంగా తీసుకునే ఆహారంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నమై యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుందని, కానీ, కొన్నిసార్లు యూరిక్ యాసిడ్ ఎక్కువగా విడుదలై మూత్రం ద్వారా వెళ్లనప్పుడే సమస్య వస్తుంది. బయటికి వెళ్లని యూరిక్ యాసిడ్ రక్తంలోకి వెళ్తుంది. ఇలా రక్తంలోకి చేరిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్ యూరిసిమియాకి దారి తీస్తుంది. అధిక బరువు ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. బాడీలో యూరిక్ యాసిడ్ పెరగడం అంత మంచిది కాదు. అందుకే, దీనిని తగ్గించుకోవాలి. దీనికోసం ఏం తినాలి, ఏం తినకూడదో తెలుసుకోండి.




**యూరిక్ యాసిడ్ పెరిగితే**

బాడీలో యూరిక్ యాసిడ్ పెరిగితే అది కిడ్నీల పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో మూత్ర విసర్జనలో సమస్యలు ఏర్పడి హైబీపి, కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్య పెరిగి నడవడానికి కూడా కొన్నిసార్లు ఇబ్బందులు వస్తాయి. రక్తంలో యూరిక్ ఆమ్లం పెరిగితే హైపర్ యూరిసిమియాగా మారుతుంది. దీంతో మన కాలి బొటనవేలు దగ్గర యూరిక్ యాసిడ్స్ పేరుకుపోయి కాలి వేలు వస్తుంది. దీనినే గౌట్ అంటారు. ఇది ముదరితే గౌట్ ఆర్థరైటిస్‌గా మారుతుంది. దీంతో ఆ ప్రాంతంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. అందుకే, ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తగ్గించాలి. ఇవే కాకుండా, గౌట్‌ని తగ్గించే ఆహార పదార్థాలు కొన్ని ఆహారాల్లో ఉంటాయి. అలానే సమస్యని పెంచే ఫుడ్స్ కూడా ఉంటాయి. వీటి గురించి సమస్య ఉన్నవారు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోకూడని ఫుడ్స్**

రెడ్ మీట్,సీ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, బఠానీలుజి, బచ్చలికూరజి, పల్లీలుజి, ఎండుద్రాక్ష, కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, షుగర్ ఫుడ్స్, బేవరేజెసజి.

**యూరిక్ యాసిడ్ ఉన్నప్పుడు ఏం తినాలి**

విటమిన్ సి ఫుడ్స్, సీజనల్ ఫ్రూట్స్,పాలకూరజి పాలు, డెయిరీ ప్రోడక్ట్స్ అన్ని రకాల బెర్రీస్ రేగిపండ్లు, నేరేడు పండ్లు, చెర్రీస్‌జి

**ఒమేగా ఫ్యాటీ యాసిడ్ ఎక్కువగా ఉన్న ఫుడ్**

**మీల్ మేకర్, సోయా ప్రొడక్ట్స్**

గ్రీన్ టీ, బార్లీ నీరు, ఎక్కువగా నీరు, కాఫీజి బ్లాక్ కాఫీ

**తగ్గేందుకు ఏం చేయాలి**

హెల్దీ వెయిట్ ఉండేలా చూసుకోండి. మంచి డైట్ ఫాలో అవ్వండి.ప్యూరిన్ ఫుడ్స్ తీసుకోవద్దుహెల్దీ ఫుడ్స్ కూడా మితంగానే తీసుకోవాలి.

**బరువు తగ్గడం**

బరువు ఎక్కువగా ఉంటే గౌట్ ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, బరువు తగ్గండి. కేలరీలని తగ్గించండి. బరువు తగ్గితే యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో కీళ్లపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఎంత హైడ్రేట్‌గా ఉంటే అంత మంచిది. ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవాలి. లోఫ్యాట్ మిల్క్, పప్పుల వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

# బ్లాక్ సీడ్స్ అందించే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీకు తెలుసా..? తెలిస్తే ఇప్పుడే తీసుకుంటారు..!

మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ విత్తనాలను ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచే ఔషధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి నూనెను తీస్తారు. కాలోంజీ విత్తనాలను రోజూ నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ విత్తనాలను పొడిగా చేసి మనం తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. ఈ క్రమంలో బ్లాక్ సీడ్స్ వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతా యని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.



**శిరోజాలు, చర్మ సంరక్షణకు..**

బ్లాక్ సీడ్స్ లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ విత్తనాల్లో విటమిన్లు ఎ, బి12, నియాసిన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. జుట్టు రాలే సమస్య ఉన్నవారు బ్లాక్ సీడ్స్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ విత్తనాలను పొడిగా చేసి నేరుగా జుట్టుకు లేదా చర్మానికి అప్లై చేయవచ్చు. దీని వల్ల శిరోజాలు, చర్మం సంరక్షించబడతాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బ్లాక్ సీడ్స్‌లో అనేక రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్న వారు బ్లాక్ సీడ్స్‌ను వాడితే ఫలితం ఉంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ సీడ్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**శ్వాసకోశ సమస్యలకు..**

బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి ఉన్నవారికి మేలు జరుగుతుంది. బ్లాక్ సీడ్స్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యవస్థను ప్రశాంత పరుస్తాయి. దీంతో శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. బ్లాక్ సీడ్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. బ్లాక్ సీడ్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెటబాలిక్ సిండ్రోమ్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి.

# పింక్ కలర్ జామ పండ్లు మీకు కనిపించాయా.. అయితే విడిచిపెట్టకుండా తినండి.. ఎందుకంటే..?

జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం. అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమిస్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబోఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటీన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.



**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.

# శత్రువులను ఓడించేందుకు చాణక్యుడు ఏం చెప్పాడో తెలుసా..?

జీవితంలో విజయానికి స్నేహితులే కాదు, శత్రువులు కూడా అవసరమేనని చాణక్యుడు చెబుతాడు. మన ఎదుగుదలకు, బలంగా మారేందుకు శత్రువుల వ్యూహాలు కూడా ఒక మార్గం చూపుతాయి. శత్రువులను ఎలా గుర్తించాలి..? వారిని ఎలా ఎదుర్కోవాలి..? ఈ విషయాల్లో చాణక్యుడి నిబంధనలను అనుసరించడం వల్ల విజయం సాధించవచ్చు. చాణక్యుడి నిబంధనల ప్రకారం జీవితంలో ముందుకు సాగేందుకు స్నేహితులు ఎంత ముఖ్యమో శత్రువులు కూడా అంతే అవసరం. ఎందుకంటే మన శత్రువులే మన విజయానికి కారణమవుతారు. జీవితంలో శత్రువులను ఎదుర్కోవడం అంత సులభం కాదు. కొన్నిసార్లు మన శత్రువులను మనం గుర్తించలేము. కానీ కంటికి కనిపించని శత్రువు కూడా మనకు కష్టాలు, దురదృష్టం తెచ్చిపెట్టగలడు మనకు తెలియకుండానే కొందరు మనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారు. వాళ్లు మనకు ప్రత్యక్షంగా ఎదురు కాకుండా.. స్నేహపూర్వకంగా నటిస్తూ, మనకు సహాయం చేస్తున్నట్లు నటిస్తారు. ఇలాంటి వారు మంచి పేరు కోల్పోయిన శత్రువులకన్నా ఇంకా ప్రమాదకరమైనవారు. ఇలాంటి వారిని గుర్తించి వారిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి. శత్రువులకు ప్రతిఘటనగా మనస్సు మీద ఆధిపత్యం కలిగి ఉండటమే మొదటి పద్ధతి.



చాణక్యుడి మాటల్లో శత్రువులను శక్తితో అదుపులో పెట్టకూడదు. వారికి మనసులో స్థానం సంపాదించాలి. ఎంత బలంగా ఉన్నా శత్రువుల బలహీనతలను అర్థం చేసుకుని వారి మనస్సులోకి ప్రవేశించాలి. శత్రువుల మనస్సును అర్థం చేసుకున్నవారు విజయానికి అడ్డుగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు కనుగొంటారు. ఇది విజయానికి దారి తీస్తుంది. శత్రువుతో వాదనకు దిగకుండా ఉండటం మంచిదని చాణక్యుడు చెబుతాడు. వాదనలోకి దిగే ముందు, ఆ వాదన వల్ల కలిగే మంచి-చెడులను ఆలోచించాలి. వీటన్నిటికంటే ముఖ్యమైన విషయం.. మన శత్రువులతో కూడా సహనంతో, స్పష్టంగా మాట్లాడటం. మాటలే యుద్ధంలో ముఖ్యమైన ఆయుధాలు. వారిని అవమానించడం లేదా నిందించడం వల్ల మాత్రమే ప్రతిఘటన పెరుగుతుంది. కాబట్టి వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, పరస్పరంగా అర్థం చేసుకునేలా చూడాలి. శత్రువులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి వ్యూహాలు వేస్తున్నారో తెలుసుకోవడం అత్యంత ముఖ్యమైన పద్ధతిగా చాణక్యుడు చెబుతాడు. శత్రువులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో మనకు అవగాహన ఉంటే వారు ఏం చేయబోతున్నారో ముందుగానే అంచనా వేయగలుగుతాము. శత్రువులను ఎదుర్కోవడంలో విజయవంతం కావాలంటే మన మాటలు కంటే మన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మన అనుభవాలను , రహస్యాలను సన్నిహితులకి మాత్రమే చెప్పాలి.

## రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది రెడ్డి రమణా రెడ్డి వాటర్ ప్లాంట్ కూల్ డ్రింక్స్ షాపు ను ప్రారంభించిన ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి





**ములుగు :** తాడ్వాయి మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది రెడ్డి రమణా రెడ్డి వాటర్ ప్లాంట్ కూల్ డ్రింక్స్ షాప్ ను ప్రారంభించిన ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , గ్రామ పంచాయితి కార్యదర్శి రేగ రాజశేఖర్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు అనుమాండ్ల రాజీ రెడ్డి , గంట సూరజ్ రెడ్డి , గట్టు వంశీ , వార్డ్ మెంబర్ బంగారి రమేష్ , తుమ్మల మల్లేష్ , గంట మనోజ్ కుమార్ , మోకాళ్ళ వెంకటేష్ , దాగ నిఖిల్ , మోకాళ్ళ శ్రీను ,తాటి ప్రదీప్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ కలిసిన సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్



**ములుగు :** తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కోసం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, ప్రవీణ్ లను సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మేడారం లోని ఐటీడీ ఏ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గారి ఆధ్వర్యంలో మేడారం ప్రాంతం లో జరిగిన మరియు 150 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించడం జరిగింది

## మేడారం ను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలి

### యూత్ జేఏసీ ములుగు జిల్లా కో కన్వినర్ సొలం రాంబాబు డిమాండ్



**ములుగు :** తాడ్వాయి మండలముని రెండుగా విభజన చేసి మేడారం ప్రాంతం, కటాపూరుని ప్రత్యేక మండలం గా ఏర్పాటు చేయాలి అని ములుగు జిల్లా యూత్ జేఏసీ కో కన్వినర్ సొలం రాంబాబు డిమాండ్ చేశారు.మేడారం మండలంగా ఏర్పాటు చేసినట్లు అయితే మేడారం చుట్టు ప్రక్కల ఉన్న సుమారుగా 25 గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వం కార్యాలయంలు అందుబాటులోకి వస్తాయి అని ప్రతి చిన్న పనికి తాడ్వాయి వరకు 25 కిలోమీటర్లు వెళ్లి రావడం దూరం ధర వ్యయం అవుతుంది అని మేడారం మండలం మీద కాంగ్రెస్ తెరాస బీజేపీ పార్టీలలో పని చేసే నాయకులు అభిప్రాయాలు చెప్పాలి అని మేడారం మండలంకు ఎవడైనా అడ్డు వస్తే తొక్కుకుంట వెళ్తాము అని, కాంగ్రెస్ పార్టీ మేడారం ప్రాంతం కు తీవ్రంగా అన్యాయం చేస్తుంది అని అన్ని పదవులు తాడ్వాయి ప్రాంతంకు ఇచ్చి మేడారం ప్రాంతం ని చిన్నచూపు చూస్తుంటే ఊరుకోం అని సరి చేసుకోకుండా ఉంటే మొదట ఓడిపోయేది ములుగు అవుతుంది అని హెచ్చరించారు మేడారంలో బ్యాంకు, కాలేజీ, పెద్ద హాస్పిటల్, రైతు సహకార సొసైటీ, బస్సు డిపో, ఏర్పాటు చేయాలి అని అన్నారు

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్





**నారాయణపేట్ జిల్లా** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని పత్తి బజార్లోని కర్ణ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్న లిజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించు కోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తి గా కోరుకుంటూ, కర్ణ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది ఇట్టి అన్నప్రసాద కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ గారు ప్రారం భించారు. గణేష్ నిమజ్జనం సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు నిమజ్జన శోభా యాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు.పూజా కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, కర్ణ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు రవి, చెన్న రెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార రథానికి పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించిన మేడారం సమ్మక్క తల్లి ప్రధాన పూజారి సిద్దబోయిన మునీందర్, కొక్కెర క్రిష్ణయ్య, అధ్యక్షులు ఆలం కృష్ణార్జున్

### మేడారం జాతర పంట నష్ట పరిహార సాధన సమితి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి రైతుల సమావేశం విజయవంతం చేయండి



**ములుగు :**మేడారం, ఊరట్టం, నార్లాపూర్, వెంగళాపూర్, కాల్వపల్లి, బయ్యక్కపేట గ్రామ పంచాయతీలలో ప్రచారం చేయుటకు ప్రచార రథాన్ని సమ్మక్క గద్దేల వద్ద పూజలు చేసి సమ్మక్క తల్లి ప్రధాన పూజారులు సిద్దబోయిన మునీందర్,కొక్కెర క్రిష్ణయ్య, అధ్యక్షులు ఆలం కృష్ణార్జున్ జెండా ఊపి ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది 06/09/2025 శనివారం రోజున మేడారం జాతర పంట నష్ట పరిహార సాధన సమితి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి రైతుల సమావేశం విజయవంతంగా జరగాలని తల్లుల గద్దెల వద్ద పూజలు నిర్వహించామన్నారు. అదేవిధంగా ఈనెల 6న జరిగే రైతుల విస్తృతస్థాయి సమావేశాన్ని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి సిద్దబోయిన శివరాజ్, గొంది శ్రీధర్,ఆలం సమ్మారావు, జంగ హనుమంతరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్, చెంగల సుభాష్, రాదారపు కిరణ్, లక్ష్మీ సమ్మయ్య, గోపాలపురం సతీష్, సంకె ప్రణయ్, చిక్క శేఖర్,బచ్చల బాబురావు,Md సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో తాడ్ పాళ్లు, నిత్యావసర వస్తువుల పంపిణీ..లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సత్య ఆంజనేయులు,,



**నారాయణపేట జిల్లా:**లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పూరి గుడిసెలు, మట్టిమిద్దెలలో నివసిస్తున్న వారికి ఇంటిపై కప్పుకునే విధంగా 36 మందికి తాడ్ పాళ్లను పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తాడ్పాళ్లతో పాటు స్టీల్ గిన్నెలు, వంట సామాన్లు, దుప్పట్లు తదితర వస్తువులను అందజేశామని అన్నారు. వర్షాకాలంలో మట్టి మిద్దెలు కారుతూ ఇంట్లోకి నీరు ప్రవేశిస్తున్న వారికి ఇబ్బంది లేకుండా ఇంటిపైన కప్పుకునే విధంగా తాడుపాళ్లను అందించామన్నారు . లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రెడ్ క్రాస్ ప్యాట్రన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ప్యాట్రన్ మెంబర్ బి.కొండయ్య,ప్యాట్రన్ మెంబర్ వీరేశం, ప్యాట్రన్ మెంబర్ డాక్టర్ శ్రీరామ్, ప్యాట్రన్ మెంబర్ అనుగొండ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు కోళ్ల వెంకటేష్, కర్ని స్వామి, సుకన్య శేఖర్, నాగరాజు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, కాకులారం అశోక్,సాయి జ్యోతి వెంకటయ్య, కట్టా వెంకటేష్, శరణప్ప, మణికంఠ గౌడ్, భార్గవ్ రాణా, వాకిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం పాఠశాల లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

### గాదె అనిత దేవి మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి




**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనిత దేవి,సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం రాంచంద్రు హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి అనితాదేవి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్ల పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని అటువంటి ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.ను విద్యార్థులందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.సునీల్ కుమార్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్కుమార్,కవిత, ఆదిలక్ష్మి, సారిక,యాకయ్య విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు వందనం...భావి భారత రూపశిల్పులు

### విద్యార్థుల భవితకు మార్గదర్శకులు


**నారాయణపేట్ :**ఉపాధ్యాయ దినోత్సవం.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి.బిజ్వార్ మహేష్ గౌడ్ తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త. మాతృదేవోభవ, పితృదేవోభవ,ఆచార్యదేవోభవ అని తల్లి తండ్రి తర్వాత స్థానం గురువుదేనని నేటి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నార గురువు అనే పదానికి ప్రత్యేకమైన అర్థముందని 'గు' అంటే చీకటి 'రు'అంటే తొలగించు అని అర్థమని అజ్ఞానం అనే చీకటిని తొలగిస్తారు కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయిందని 'గు'అంటే గుహనమైనది, తెలియనిది.'రు'అంటే దానిని రుద్యము చేసేది .అంటే ఆ రహస్యమైన దానిని తెలియపరిచేది.ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్నారు కాళోజి.జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే ఆ జన్మకు సార్థకతను ఇచ్చేది గురువులు విద్యార్థులు తమకంటే మెరుగైన ప్రయోజకులు కావాలని నిస్వార్థంగా ఆలోచించేది గురువు మాత్రమే వారు విద్యార్థుల భవిష్యత్తు గురించి నిరంతరం పరితపిస్తారన్నారు. గురుపూజోత్సవం అనగానే సర్వేపల్లి రాధాకృష్ణన్ రూపం సాక్షాత్కరిస్తుందని దేశమంతటా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలన్నీ పండుగగా నిర్వహించుకునే సుదినం ఈ రోజు అని డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ఉపాధ్యాయుడ సృష్టి స్థితి లయల నిర్దేశకుడని, గురు బ్రహ్మ,గురు విష్ణు,గురు దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ శ్రీ గురువే నమః....మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోను,ప్రతిక్షణంలోను అతను ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడని అతను నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుర్తుగా ఒక గురువు దాక్కునే ఉంటాడనీ ఆ గురువును మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యను అభ్యసించినప్పుడేనన్నారు. ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావిస్తూ తన భవిష్యత్తును ఆయన అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగాలన్నారు.పుస్తకంలోని పాఠాలే కాదు జీవితంలో నిర్వాసిక పాఠాలు ,గుణపాఠాలు తెలుసుకోవడం గురువుకే సాధ్యమవుతుందని గురువు దేవుడు ఎదురైతే నేను ముందుగా గురువుకే వందనం చేస్తానంటాడు ప్రఖ్యాత కవి కబీర్ గురువు గొప్పదనం అలాంటిది గురువు లేని విద్య గుడ్డిది అని భావించి ఏకలవ్యుడు ద్రోణాచార్యుడి ప్రతిమను ఎదురుగా ఉంచి విలు విద్య సాధన చేశాడన్నారు.ఒక వైద్యుడు,ఒక ఇంజనీర్,ఒక న్యాయవాది నిర్లక్ష్యం వహిస్తే కొంత నష్టమే వాటిల్లుతుంది కానీ ఉపాధ్యాయుడు అలా చేస్తే ఒక తరం నష్టపోతుందని కాబట్టి గురువులెప్పుడు పిల్లలకు ఆదర్శంగా నిలవాలని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ లా మేధోపరమైన,సంస్కృతి పరమైన,శాస్త్ర సంబంధమైన వారసత్వాన్ని ఒక తరం నుంచి మరో తరానికి అందించే వాటిని విద్యాలయాలుగా భావించాలనేది రాధాకృష్ణన్ భావన అని తెలిపారు. విద్యాలయాలు బండి అయితే వాటిని నడిపించే ఇరుసులు గురువులు అని ఒక తరాన్ని ముందుకు నడిపించాలన్న, ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న కేవలం అది గురువులకే సాధ్యమవుతుందన్నారు. కంప్యూటర్లు,మొబైల్స్, ఎల్సీడీలు,ప్రొజెక్టర్లు ఇలా ఎన్ని సాంకేతిక పరికరాలు ఉన్న గురువుల ప్రభావం తగ్గలేదంటే అది గురువుల గొప్పదనమని గురువుల దిశా నిర్దేశం తప్పకుండా అవసరమే అని ప్రస్తుత విద్యా విధానంలో కూడా మార్పులు వస్తున్నాయని ఆ మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.






## మేడారం నిండు కల సౌకర్యాలతో మహా పెద్ద జాతర

### జాతర సమయానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం మంత్రి సీతక్క







**ములుగు :** మేడారం మాస్టర్ ప్లాన్ అమలు భక్తుల సౌలభ్యం ప్రధాన లక్ష్యంసమ్మక్క సారలమ్మల త్యాగ ఔన్నత్యానికి తగిన వేడుకగా మహా జాతర మేడారం మహా జాతర ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ సమీక్షలో మంత్రి సీతక్క సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర నిర్వహణ, ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర ఉన్న తాధికారులుపలు విభాగాల ఇంజనీర్లు హాజరయ్యారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణం నూతన డిజైన్ను మంత్రులు పరిశీలించారు. డిజైన్లో అవసరమైన మార్పులపై చర్చించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహా జాతర ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారుల అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని సూచించిన ఆమె, భక్తుల దర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో అమర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులు సౌకర్యంగా దర్శించుకునేలా గద్దెల ఎత్తును పెంచాలన్న పూజారుల అభ్యర్థనను కూడా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి సీతక్క, జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించనున్నట్లు ప్రకటించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా జాతరకు 150 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో అదనపు నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు.జాతర నిర్వహణ ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను ముఖ్యమంత్రికి నివేదించి, వారి ఆమోదం తర్వాత పనులు వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకు వెళ్తామని, మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయం తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను అలంకరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం ద్వారా భక్తులందరికీ సౌకర్యవంతమైన వాతావరణంలో మహా మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రులు స్పష్టం చేశారు.

# విఘ్నాధిపతి వినాయక

**భజనలు పాటలతో మారు మ్రోగుతున్న వినాయక మండపాలు**



**మంథని, :**ముక్కోటి దేవుళ్లలో వినాయకుడు ప్రత్యేకము. త్రిమూర్తుల దగ్గర నుంచి అందరూ దేవుళ్ళు వినాయకుని పూజించేవాళ్లే. ఏ పని మొదలుపెట్టిన ఏ విఘ్నాలు రాకుండా చూడవయ్యా గణేశా అని వినాయకుడికే తొలి పూజ చేస్తారు. అలా మనం చేసే పనుల్లో అడ్డంకులు రాకుండా అన్ని విఘ్నాలను తొలగించే దేవుడు కాబట్టే విఘ్నాధిపతి అన్న పేరు ఉంది. వినాయకుడికి శివుడు కూడా ఏదైనా పని మొదలుపెట్టే ముందు వినాయకుడికి పూజ చేసే మొదలు పెడతారని పురాణాల్లో ఉంది. అలాంటి మన విఘ్నాధిపతికి ప్రత్యేక వైభవంగా జరిపే వినాయక చవితి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు.

**వినాయక వ్రతం ఎలా చేయాలి**

వినాయక వ్రతం ఎలా చేయాలి శ్లోకాలు చదువుతున్నప్పుడు విగ్నేశ్వరుడికి వేటి వేటితో పూజ చేయాలన్నది తెలుసుకుందాం.వ్రతం చేయాలనుకునే ప్రదేశంలో పీట వేసుకోవాలి. వినాయకుడి విగ్రహానికి పసుపు రాసి తమలపాకుల చివర తూర్పు వైపు గానీ ఉత్తరం వైపుకు గాని ఉంచుకోవాలి. ఒక పళ్లెంలో బియ్యం పోసుకొని వాటిపై తమలపాకులను పెట్టుకోవాలి. అగరవత్తులు వెలిగించి దీపారాధన చేసిన తర్వాత పీటపై వినాయకుడి విగ్రహాన్ని ఉంచుకొని పాలవెల్లికి పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టి దాన్ని విఘ్నేశ్వరుని తలపై వచ్చేలా తాళ్లు కట్టి పైన కట్టుకోవాలి. పాలవెల్లి పై పత్రి వేసుకుని పాలవెల్లి నలువైపులా మొక్కజొన్న పొత్తులను కట్టుకొని పండ్లతో అలంకరించుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్ళు కుడుములు గారెలు పాయసం మొదలైన పిండి వంటలు చేసుకుని దగ్గర పెట్టుకోవాలి. వినాయకుడి విగ్రహం ఎదురుగా పీటపై కొన్ని బియ్యం పోసుకొని దానిపై రాగి వెండి లేదా మట్టి పాత్రకు పసుపు రాసి పాత్ర పై జాకెట్టు గుడ్డ వేసి కొన్ని మామిడాకులు ఉంచి దానిపై కొబ్బరికాయ ఉంచి కలశం ఏర్పాటు చేసుకోవాలి.

**పూజకు కావలసిన సామాగ్రి**

పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూలదండలు, అరటి పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం లేదా చక్కెర, పంచామృతం, తోరణం, కుందులు, నెయ్యి, నూనె, దీపారాధనకు వత్తులు, 21 రకాల ఆకులు (పత్రి) ఒక గ్లాసులో చెంచా ఆచమనం చేయడానికి మూడు తమలపాకులు, రెండు వక్కలు, రెండు పండ్లు, దక్షిణ ఉంచుకోవాలి. ఆచమనం చేసిన తర్వాత చేతులు తుడుచుకోవడానికి ఒక తువ్వాలు పూజ చేసే వాళ్ళు బొట్టు పెట్టుకుని పీటపై కూర్చోవాలి.

# గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

**303 కిలోమీటర్లు మేరా కొనసాగనున్న గణేష్ శోభాయాత్రలు**
**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం**
**నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన జిహెచ్ఎంసి**




**హైదరాబాద్:**గణేష్ నిమజ్జనానికి జిహెచ్ఎంసి అన్ని ఏర్పాట్లు చేసింది. కట్టుదిట్టమైన ఏర్పాట్లతో సర్వం సిద్ధం చేసింది.13 కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు,30 వేల మందితో పోలీసు బందోబస్తు, 160 యాక్షన్ టీంలు, నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులు,72 కృత్రిమ కొలనులు,134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు,హుస్సేన్ సాగర్ లో 9 బోట్లు సిద్ధం చేస్తున్నారు.200 మంది గజ ఈతగాళ్లు,శానిటేషన్ కోసం 14,486 మంది సిబ్బంది 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అంచనా వేస్తున్న అధికారులు ఖైరతాబాద్ భారీ గణేష్ నిమజ్జనం ఆరో తేదీ మధ్యాహ్నం 1:30 గంటల లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీలో టికెట్లు నిర్ణయించేది కోర్ కమిటీనే

**నిజామాబాద్ జిల్లా :-**గత కొన్నేళ్లుగా నిజామాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ చాలా బలంగా తయారైంది. స్థానిక ఎన్నికలు ఈనెల చివరి నాటికి జరిగే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్టే భారతీయ జనతా పార్టీలో టికెట్ల కోసం భారీగా డిమాండ్ ఏర్పడింది. కాగా కొంతమంది జడ్పిటిసి,ఎంపీటీసీ, కౌన్సిలర్లు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహులు ఎవరికి వారే తమ నియోజకవర్గ నాయకుల దగ్గర టికెట్ ఇప్పించాలని కోరుతున్నారట. దానికి తగ్గట్టే కొంతమంది నాయకులు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న తమ తమ అనుచరులకు టికెట్లు ఇప్పిస్తామని హామీ ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తీరా ఈ వ్యవహారం అంతా పార్టీ పెద్దల చెవిలో పడింది. క్రమశిక్షణకు మారుపేరైన భారతీయ జనతా పార్టీలో టికెట్ల ఎంపిక ప్రక్రియ ఏ ఒక్క నాయకుడికీ లేదని వారు స్పష్టంగా చెప్పేశారట. వ్యక్తిగతంగా ఎవరికి కూడా టికెట్లు ఇచ్చే అధికారం భారతీయ జనతా పార్టీలో లేదని, జిల్లా కోర్ కమిటీ ఆశావాహుల జాబితా తయారు చేస్తుందని, దానికి అనుగుణంగానే రాష్ట్ర అధ్యక్షుని నిర్ణయం మేరకే టికెట్లు దక్కుతాయని జిల్లాకు చెందిన భాజపా ముఖ్య నేత తెలియజేశారు. దీంతో ఈ టికెట్ నీకే అని అభయమిచ్చిన కొన్ని నియోజకవర్గాల నేతల పరిస్థితి అగమ్యగోచరమైంది.

# తుంగతుర్తి మండల కేంద్రం లోనీ పలు గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమం



**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి సైదులు, ఎస్ఐ క్రాంతి కుమార్**

**తుంగతుర్తి :** తుంగతుర్తి మండల కేంద్రంలోని పలు గణేష్ మండపాల వద్ద ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వెలుగుపల్లి రోడ్డులో గల గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో కేతిరెడ్డి సుజన్యా రెడ్డి, ఆమె కుమార్తెల సహకారంతో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమా తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించగా, ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉత్సవ కమిటీల సభ్యులు భక్తులు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి**


**పెద్దపల్లి ప్రతినిధి, గడిపల్లి అజయ్ కుమార్, టుడేస్ న్యూస్, సెప్టెంబర్ 5:** భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు సెలవుదినం కాదు. ఉత్సవం జరుపుకొనవలసిన దినం. పాఠశాలలు యధావిధిగా జరిగి, ఉత్సవాలు జరుపుకుంటాయి. ఈ రోజున ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిల లో పురస్కారాలు, గౌరవసత్కారాలు జరుగుతాయి. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబరు 5వ తేదీన జరుపుకుంటారు. మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము. అంతర్జాతీయ వైద్య వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజులపాటు బానిసలు ఉపాధ్యాయుల పరిస్థితి పై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నిర్దిష్ట సిఫారసులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించింది. స్టేటస్ ఆఫ్ ది టీచర్స్ పత్రాన్ని ఆమోదించిన అక్టోబర్ ఐదు న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించి సదరు సిఫారసుల అమలను ప్రతి ఏట సమీక్షించాలని నిర్ణయించింది.

**1994వ సంవత్సరం నుంచి ఉపాధ్యాయ దినోత్సవాలు**

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 5న ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో విద్యాలయాలలో వేడుకగా నిర్వహిస్తారు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం 1994 వ సంవత్సరం నుండి అక్టోబర్ ఐదు నుండి జరుపుతున్నారు.

**మనదేశంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం**

సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబర్ 5– 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త రాజనీతిజ్ఞుడు. అతను గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. అతను 1949 నుండి పదుల1952 వరకు సోవేటివ్ యూనియన్లు భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. అతను 1939 నుండి 1948 వరకు బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాలుగవ వైస్ ఛాన్సలర్గా ,1931 నుండి 1936వరకు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి రెండవ వైస్ ఛాన్సర్ గా కూడా ఉన్నాడు. రాధాకృష్ణన్ త్రిలణాత్మక మతం తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావంతమైన విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు. అతను కలకత్తా విశ్వవిద్యాలయం లో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్ 1921 నుండి 1932 వరకు ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని స్పాండింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్ రిలీజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలందించాడు. భారతీయ తాత్విక చింతనలో పాశ్చ్య తత్వాన్ని ప్రవేశపెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి తర్వాత రాష్ట్రపతిగా ఒక పర్యాయ పదవిని చేపట్టి భారతదేశపు అత్యంత క్లిష్ట కాలంలో (చైనా పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు.




# పాఠశాలలకు వరుస సెలవులు

**విద్యార్థులు, ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. ఈ జిల్లాల్లో హాలిడే డిక్లేర్ సిఎస్ ఉత్తర్వులు జారీ..!!**



**పెద్దపల్లి :**విద్యార్థులు, ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. వినాయక చవితి వేడుకల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేశ్ నిమజ్జనం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నెల 6వ తేదీన (శనివారం) సెలవు ప్రకటించింది. అయితే ఈ సెలవు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు వర్తించదు. కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో మాత్రమే సెలవు ఉండనుంది. ఈ జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలకు సాధారణ సెలవు దినంగా ప్రకటించింది.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సి ఎస్) బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి సంవత్సరం గణేశ్ నిమజ్జనానికి భారీగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు, ఇతర భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. నిమజ్జనం ప్రధానంగా హుస్సేన్ సాగర్, ఇతర చెరువుల వద్ద జరగనుంది. ఈ సెలవు వల్ల ఉద్యోగులు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం లభిస్తుంది. సాధారణంగా గణేశ్ నిమజ్జనం జరిగే రోజున నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ సెలవు కారణంగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణ ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో వారికి ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశ్యంతో పైన పేర్కొన్న జిల్లాల పరిధిలోని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో యథావిధిగా కార్యకలాపాలు కొనసాగుతాయి.

**వరుసగా మూడ్రోజుల సెలవు..**

ఇక ఆయా జిల్లాల పరిధిలోని విద్యార్థులకు, ఉద్యోగులకు మరో గుడ్‌న్యూస్ ఏంటంటే వరుసగా మూడ్రోజుల సెలవులు రానున్నాయి. సెప్టెంబర్ 5 శుక్రవారం రోజున ముస్లింల పవిత్ర దినం మిలాద్–ఉన్–నబీ మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా తెలంగాణ సర్కార్ ఇప్పటికే సెలవు దినంగా ప్రకటించింది. సెప్టెంబర్ 6న శనివారం గణేష్ నిమజ్జనాల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో సెలవు ప్రకటించారు. ఆ తర్వాత రోజు సెప్టెంబర్ 7న ఆదివారం వస్తోంది. దీంతో ఆయా జిల్లాల్లో వరుసగా మూడ్రోజులు సెలవులు వచ్చినట్లు అయింది. ఈ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఇది నిజంగా తీపి కబురే. ఈ మేరకు వీకెంట్ టూర్ ప్లాన్ చేసుకునేందుకు అవకాశం దక్కింది.

# శాంతియుత వాతావరణంలో నిమర్జన వేడుకలు జరుపుకోవాలి

**గణనాథుని నిరమర్జనానికి పకడ్బంది చర్యలు**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు**





**పెద్దపల్లి :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో గురువారం పెద్ద చెరువు వద్ద స్థానిక నాయకులు అధికారులతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విఘ్నేశ్వరుడి మంటపాలా నిర్వాహకులు శాంతియుతంగా తమ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించి ఎలాంటి గొడవలకు తావు లేకుండా మద్యానికి దూరంగా ఉండి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలను గమనిస్తూ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్రమ పద్ధతిన చక్కటి వాతావరణంలో భజనలతో ర్యాలీలు నిర్వహించాలని అలాగే గొడవలకు ఎవరు తావు ఇవ్వవద్దని అన్నారు. నిర్దేశించిన సమయంలో విగ్రహాలను మండపాల నుంచి తరలించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమీప చెరువుకు తరలి వెళ్లి త్వరితగతిన నిమజ్జనం చేపట్టాలని సూచించారు. చెరువు కట్ట వద్ద అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ తో పాటు వైద్యము మంచినీటి సదుపాయం అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే చెరువు సమీపాన గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్ ను ఏర్పాటు చేశామని కట్టపై భారీ గేట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. చెరువులో సైతం గజ ఈత గాళ్ళు అందుబాటులో ఉంటారన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు నిమజ్జనం చేసే సమయంలో విగ్రహాలతో ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పడాలని సూచించారు. భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని అలాగే మున్సిపల్ సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని ప్రశాంతంగా వేడుకలు ముగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినిపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఐ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, పడాల అజయ్ గౌడ్, అమీరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు, కుమార్ కిషోర్, కలేపల్లి జానీ, దున్నపోతుల రాజయ్య, మమ్మద్ రఫీక్, సంతోష్ రావు, శ్రీనివాసరావు, ప్రభాకర్, గాదాసు రవీందర్, మందల సత్యనారాయణ రెడ్డి, మూల సత్యం, వలస నీలయ్య, నోముల శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్,ఎస్సై శ్రావణ్ కుమార్,ఏఈ రాజ్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ రాజు, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో టాస్క్ కోర్సుల పై అవగాహన కల్పించాలి**
**2023-2024 2024-2025 పాసైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన**





**పెద్దపల్లి, సెప్టెంబర్-04:**సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకొవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టాస్క్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్, వివిధ వృత్తి నేర్పిన కోర్సులు పూర్తి చేసిన వారిలో ప్రస్తుతం 30 శాతం అభ్యర్థులకే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని కనీసం 60 నుంచి 65 శాతానికి పెంచడమే లక్ష్యంగా టాస్క్, టీ– హబ్, టీ –వర్స్క్ వంటి వివిధ సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు.టాస్క్ ,జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో 2023–2024 2024–2025 విద్య సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు టెలి పెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కల్పించబడునని,యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఇతర నైపుణ్య శిక్షణ 15 రోజుల పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ తర్వాత అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు.పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు వివిధ నైపుణ్య కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని, సెప్టెంబర్ 10 లోపు ఆసక్తి గల యువత తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనేక మంది అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల రూపాయల ప్యాకేజీ లతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉపాధి లభించిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ తో పాటు సాఫ్ట్ స్కిల్స్, ఇతర శిక్షణ చాలా అవసరమని అన్నారు.ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు అందించే కోర్సులు, నైపుణ్య శిక్షణ గురించి డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర వృత్తిని పుణ్య కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో టాస్క్ ప్రతినిధులు ప్రదీప్ రెడ్డి ప్రోగ్రామ్ మేనేజర్ , సుధీర్ గారు మరియు టెలిపర్ఫార్మెన్స్ కంపెనీ ప్రతినిధులు గీతు చక్రబర్తి వైస్ ప్రెసిడెంట్ , అతుల్ శర్మ – సీనియర్ డైరెక్టర్ , జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు , మేనేజర్ గంగ ప్రసాద్, కౌసల్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు లో గణేష్ నిమజ్జనం ను , నిమజ్జనం శోభా యాత్ర ను పరిశీలించిన ... జిల్లా కలెక్టర్ శ్రీ రంజిత్ భాషా ఐఏఎస్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

### కర్నూల్ లో వినాయక నిమజ్జనోత్సవం



**కర్నూలు :**భద్రత ఏర్పాట్ల ను పర్యవేక్షించిన ... జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ గణేష్ నిమజ్జనం సందర్భం గా మొదటగా కర్నూల్, రాంబొట్ల దేవాలయ గణేష్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ రంజిత్ భాషా ఐఏఎస్ , జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , మరియు ప్రజా ప్రతి నిధులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పాతబస్తీలో నిమజ్జనం శోభా యాత్రను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కాలినడకన పర్యటించి పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాల న్నారు. వినాయక నిమజ్జనం పూర్తి అయ్యేవరకు అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖ అధికారుల సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమ సజావు ాగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంట సిఐలు తేజోమూర్తి, రామయ్య నాయుడు, మన్సురుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు వేణుగోపాల రాజు, ఖాజావలి ఉన్నారు

# ఆంధ్రప్రదేశ్ గ్రీవింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పల్లి. శ్రీను.



**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామానికి చెందిన వ్యక్తి పల్లి. శ్రీను. ఇతను టిడిపి పార్టీలో ఎనలేని సేవలు చేసారు 2024లో తెలుగుదేశం పార్టీ కోసం చేసిన సేవ చూసి తెలుగుదేశం పార్టీ గుర్తించి ఆంధ్రప్రదేశ్ గ్రివింగ్ అండ్ బ్యూటిఫీకాషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆకాశం అందిపుచ్చుకోవడానికి సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యు లు రోషన్ కుమార్ పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ బాబు. మండల నాయకులు గరిమళ్ల చలపతి ముసునూరు రాము మాజీ జడ్పిటిసి పెదబాబుకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పల్లి శ్రీను మాట్లాడుతూ..టిడిపి పా ర్టీ కష్టపడిన వారికి ఎప్పటికైనా స్థానం కల్పిస్తామని మాట నవ్వేర్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ ఏర్పాట్లులను పరిశీలన





**అనంతపురం :**సెప్టెంబర్ 10న అనంతపురములో సూపర్ 6 – సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లు పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ జోనల్ కో-ఆర్డినటర్ కోవెలమూడి రవీంద్ర నాని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అక్కడ గ్యాలరీ లు, పార్కింగ్ ఏరియా లను , హెలిప్యాడ్ స్థలన్ని పరిశీలించారు.

# అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు



**అనంతపురం :**అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ను ఇంకా ఎందుకు అరెస్టు చేయకుండా నానుస్తున్నారు అంటూ ఎమ్మెల్యే ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలు చేసిందిఎమ్మెల్యే పై గతంలో హత్య కేసు నమోదయిందని దీనిపై స్టే కోరుతూ ఇప్పటికే 7 సార్లు ఆయన హైకోర్టును ఆశ్రయించడం, ఆరుసార్లు స్టే ఇవ్వడం జరిగాయి. ఏడో సారి స్టే కోరుతూ హైకోర్టును ఆశ్రయించారని ఈ సందర్భంగా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యే అయినంత మాత్రాన కేసుల నుంచి బయట పడలేరని, హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని అసలు రాజకీయాల్లోకి ఎలా తీసుకున్నారని కూడా హైకోర్టు ప్రశ్నించింది ఇక. స్టే ఇవ్వాలా వద్దా అనే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొంటూ వాయిదా వేసింది హైకోర్టు స్టే ఇవ్వకపోతే ఎమ్మెల్యే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం వుందన్నారు

# పంబాల కుల సమస్యపై ఎస్సీ ఎస్టీ కమీషన్ ను సంప్రదిస్తాం



**కరీంనగర్ :**పంబాల కుల సమస్యపై ఎస్సీ, ఎస్టీ కనీషన్ ను సంప్రదిస్తామని పంబాల కుల ఐఖ్యవేధిక రాష్ట్ర కమిటి నాయకులు మాజీ ఎంపిటీసి గొట్టే అంజయ్య,మాజీ సర్పంచ్ దేవ శ్రీ నివాస్ తెలిపారు. గురువారం నాడు కరీం నగర్ జిల్లా కేంద్రంలో వారు విలేకరుల సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. పంబాల కుల దృవీ కరణ పత్రాలు ఇవ్వడం లేదని,దీంతో తాము అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వారన్నారు. శంకరపట్నం మండల పరిదిలోని తాడికల్ గ్రామానికి చెందిన కొరిమి సూర్యుడు,చంద్రుడు, వెన్నెల కుల దృవీకరణ పత్రాల కొరకు గత నాలుగేళ్ళుగా ఎంఆర్ఓ కార్యాలయం చుట్టు తిరుగుతూ వేసారు పోతున్నారని ,అయినా కూడా సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించడంలేదని వారు ఆరోపించారు. సకాలంలో దృవీ కరణ పత్రాలందక వీరి పై చదువులు ఆటకెక్కే ప్రమాదం తలెత్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంబాల కులాన్ని ఎస్సీ ఏ,లో చేర్పించడం జరిగిందని ప్రభుత్వం నిబందన ఉన్నప్పటికి కూడా అధికారులు సర్టిఫికేట్‌లు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు దుయ్య బట్టారు. అన్ని రంగాల్లో వెనకబడిన పంబాల కులస్థుల పై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపి స్తోందని సంఘం వారు ఆరోపించారు. ఇప్పటికై ప్రభుత్వం పంబాల కులాన్ని ఎస్సీ,ఏ, దృవీకరణ పత్రాలు జారీ చేయాలని,లేనిఎడల ఆందోళన చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో గొట్టే రవి,సురేందర్, గొట్టే శ్రీహరి తదితరులు పాల్గోన్నారు.

# దాతృత్వానికి ప్రతీక - మదర్ థెరిసా జీవితం

### (05 సెప్టెంబర్ "అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం" సందర్భంగా)

అమ్మ అంటే త్యాగం. అమ్మ అంటే నమ్మకం. అమ్మ అంటే కరుణ. అమ్మ అంటే అనంతమైన ప్రేమ. కన్న తల్లి బిడ్డల కడుపు చూస్తుంది. అమ్మ చేతి స్పర్శ విశ్వాసాన్ని కూర్చే ఔషధం. ప్రేగు బంధం పెనవేసుకున్న అమ్మకు మించిన దైవం లేదు. అమ్మ హస్తం అమృత తుల్యం. కన్న తల్లి ప్రేమను కురిపించడం సర్వసాధారణం. అమ్మ కాని అమ్మలు కూడా తల్లిని మరిపించి, సకల సపర్యలు చేస్తే అదో అద్భుతం, కనివిని ఎరుగని విశేషం. అవసరార్థులు, ఆకలితో అలమటించే అభాగ్యులు, తీవ్ర రోగాల బారిన పడి జీవచ్ఛవంలా బతుకులను ఈడుస్తున్న కడు పేదలకు తానే కన్న తల్లిగా మారి, సకల సపర్యలు చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడగలగడం ఆమెకే సొంతం. ఆమె జీవితం అవసరార్థులకే అంకితం. ఆమె ఓ ప్రపంచ శాంతిదూత, ఓ ఆపన్నహస్తం, స్వచ్ఛంద నేస్తం. ఆమె ఎవరో కాదు పేరులోనే తల్లిని ఇముడ్చుకున్న మహోన్నత మహిళ, మదర్ థెరిస్సా.

**అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం-2025:**

అసాధారణ, అత్యుత్తమ శ్రేణి మహిళ మదర్ థెరిసా పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు పాటుపడిన కారణంగా ప్రపంచ దాతృత్వ గుణానికి ప్రతీకగా నిలిచిన నొబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా 2012 నుంచి ప్రతి ఏట 05 సెప్టెంబర్ రోజున "అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ)" పాటించాలని ఐరాస నిర్ణయించడం ముదావహం. సామాజిక బాధ్యతను తట్టి లేపడం, దాతృత్వ చర్యలకు ప్రేరణనివ్వడంతో పాటు మానవాళి ఎదుర్కొంటున్న పేదరికం, ఆకలి చావులు, విద్య, సంక్షేమం లాంటి సమస్యల పట్ల పౌర సమాజాన్ని జాగృత పరచడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న సేవలు కూడా పెద్ద మార్పుకు నాంది పలుకుతాయని కూడా ప్రచారం చేయడం జరుగుతుంది. పేదరిక నిర్మూలన, పీడిత జనాల రక్షణ, ఆకలి కేకలకు అన్నం ముద్ద అందించడం, గాయపడిన గుండెలకు సాంత్వన కూర్చడం, సహానుభూతితో సమస్యలకు పరిష్కారం చూపడం లాంటి లక్ష్యంతో మదర్ థెరిసా తన జీవితాన్ని ఆసాంతం అవసర ప్రజా సేవకు అంకితం చేసారు. మదర్ థెరిసా జీవితం దాతృత్వ ఔదార్య స్ఫూర్తిని రగిలించడం జరుగుతోంది. అంతర్జాత దాతృత్వ దినం – 2025 ఇతివృత్తంగా "పేదరిక నిర్మూలనలో ప్రపంచ సంఘీభావం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

**మానవీయ సేవలకు ప్రతిరూపం మదర్ థెరిసా:**

26 ఆగస్టు 1910 పుణ్య గడియల్లో స్కోప్జీ, మర్సిడోనియాలో జన్మించిన మదర్ థెరిస్సా అసలు పేరు "అగ్నెస్ గోంక్సహ బొజాక్సిహివూ". ఆమె 27 ఆగస్టు రోజున బాప్టిజమ్ స్వీకరించడం జరిగింది. చిన్నారి చిన్నతనంలా నుంచే మిషనరీల్లో సేవలు చేయడం ప్రారంభించింది. అవసరార్థులు, అనాథలు, దీర్ఘకాలిక రోగులకు సేవలు చేయడానికి 1928లో ఇంటిని వదిలి 'సిస్టర్స్ ఆఫ్ లొరెటో'లో చేరి ఇండియాలో సేవలు అందించడానికి అంకితం అయి పోయింది. నన్స్ విభాగంలో శిక్షణ అనంతరం కలకత్తాలోని పాఠశాలలో టీచర్‌గా 1931 నుంచి 1948 వరకు సేవలు అందించింది. ఈ కాలంలో పేదరికాన్ని చూసి చలించిపోయి, శాశ్వతంగా సేవామార్గాన్ని నిర్ణయించుకుంది. 1950లో "మిషనరీస్ ఆఫ్ చారిటీ, కలకత్తా"ను ఏర్పాటు చేసి ఒక సమూహాన్ని ఏర్పరచుకొని మురికి వాడల్లో మగ్గుతున్న కడు పేదలకు స్వచ్ఛందంగా సేవలు చేయడం, విద్య బోధించం, ఆకలి తీర్చడం, రోగులకు ఉపశమన సేవలు చేయడం ప్రారంభించింది. తను నిర్మించిన మిషనరీ సామ్రాజ్యం 130కి పైగా దేశాలకు విస్తరించి లక్షలాది సేవకులకు కేంద్రంగా మారింది. ఇండ్లు లేని వీధి బాలలకు తానే అమ్మగా మారి సకల సపర్యలు చేసి, మానవతకు నిలువెత్తు రూపంగా నిలిచింది. మదర్ అమూల్య సేవలకు ప్రతిగా ప్రపంచ పౌర సమాజం పలు పురస్కారాలు ఆమెను వరించాయి. వాటిలో ప్రధానమైనవిగా భారత ప్రభుత్వ పద్మశ్రీ, జాన్ పోప్ శాంతి బహుమతి, కెన్నెడీ అవార్డు, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ పురస్కారం, యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, నోబెల్ శాంతి బహుమతి, భారత రత్న, ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్, అమెరికా గౌరవ పౌరసత్వం, కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ లాంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు ఉన్నాయి.

ఐదు భాషల్లో అనర్గళంగా మాట్లాడగల మదర్ థెరిసా 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని అందుకొని 2015లో పోప్ ఫ్రాన్సిస్ చేత "సెయింట్ థెరిసా ఆఫ్ కలకత్తా"గా గుర్తించబడింది. 05 సెప్టెంబర్ 1997 రోజున అమరత్వం పొందింది మథర్ థెరిసా. ఆమె వర్ధంతిని "అంతర్జాతీయ చారిటీ దినం"గా పాటించడం జరుగుతున్నది. పలు దేశాల్లో థెరిసా పేరున సంస్థలు, వీధులు, యూనివర్సిటీ, కాలేజీలు, పాఠశాలలు కూడా నెలకొల్పడం జరిగింది. మానవీయ సేవలకు తన జీవితాన్ని అంకితం చేయడమే కాకుండా లక్షల మంది సేవకుల దళాలను ఏర్పాటు చేసి అమూల్య సేవలను నిరు పేదలకు అందించి, నేటి తరానికి దారి దీపంగా నిలుస్తున్నారు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# గురుః సాక్షాత్ పరబ్రహ్మ !

### (05 సెప్టెంబర్ "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా)

ఒక సామాన్య మానవున్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చగల ధీర మేధావి గురువు. తొలి అక్షరం దిద్దించడం, వ్యక్తిత్వ వక్రగుణాలను సవరిస్తూ, సన్మార్గాలను చూపుతూ, అత్యున్నత స్థాయికి ఎదిగే వరకు మన వెంట నిడిచి, వెన్నెముకలా నిలిచి, నిరాశలో ఆశల విత్తులు నాటుతూ, కొవ్వత్తిలా తను కరిగిపోతూ రేపటి తరానికి దారి దీపంగా నిలుస్తూ, తడబడినపుడు ఊత కర్రగా మారగల మహోన్నత దైవ రూపం, నడిచే ఆదర్శాల నిధి గురువు మాత్రమే. పాఠ్యాంశాలను బోధిస్తూ, వెన్నుతట్టి నడక, నడతల్ని నేర్పుతూ, జ్ఞానోదయాన్ని కలిగించగల నిస్వార్థ జీవి ఉపాధ్యాయుడు. ఢిల్లీకి రాజైన సద్గురువుకు పాదాభివందనం చేసేది భాధ్యతగల శిష్యుడే. పెరిగే మొక్కకు ఊత కర్ర ఉపాధ్యాయుడు. భగవంతుడితో భక్తుడి సంబంధం లాంటిదే గురు శిష్యుల పరమ పవిత్ర సంబంధం. గురువులు సృష్టి కర్త వంటి వారు. విద్యార్థికి జ్ఞానాన్ని అందించి, కొత్త విషయాలను నేర్పించే పాత్రను పోషిస్తారు. గురువు మార్గ నిర్దేశనం చేస్తూ, మోక్షం వైపు నడిపిస్తారు. గురువు పరంధాముడు, అజ్ఞాన చీకట్లను చిదిమేసి జ్ఞానోదయం కలిగించే వారు. గురువు పరివర్తకుడు, భవిష్యత్తు తీర్చిదిద్దే మేధావి.

**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం - 2025:**

ఉపాధ్యాయుడు రేపటి తరం నిర్మాతలు. తరగతి గదుల్లోనే జాతి నిర్మాణం జరుగుతుంది. గురువుకను నమ్మిన శిష్యుడికి ఎదురుండదు. గురువు ప్రాధాన్యాన్ని గుర్తించిన డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచన మేరకు తన పుట్టిన రోజును భారతదేశ "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (నేషనల్ టీచర్స్ డే)"గా పాటించడం 1992 నుంచి ఆనవాయితీగా మారింది. విజ్ఞానం, లోక జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, వివేకం, విద్యాబుద్ధులు, శాస్త్రీయ దృక్పథం, మంచి అలవాట్లు, ప్రేరణ కల్పించడం, పొరపాట్లను నిర్దయగా సవరించడం, కెరీర్ నిర్మించడం లాంటి బహుముఖీల లక్ష్యాలను మదిలో నింపుకొని తమ విధులను సక్రమంగా, పవిత్రంగా నిర్వహించే గురువులు శిష్యుల దృష్టిలో బ్రహ్మ సమానులే. పుస్తకాల్లో పాఠాలను మాత్రమే బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులు. పాఠ్యాంశాలతో పాటు హృదయపూర్వకంగా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే మహామహుభావులు మాత్రమే సద్గురువులు. పిల్లల్లో దయ, కరుణ, ఉత్సుకత, ధైర్యం, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ అనబడే విత్తులు నాటి నీడనిచ్చే మహా వృక్షాలుగా మార్చగల మహోన్నతులు సద్గురువులు. ఓపిక, బేషరతు త్యాగాల ప్రతిరూపం ఉపాధ్యాయులు.

**గురువులకే గురువు డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ :**

05 సెప్టెంబర్ 1888 రోజున తికుత్తని, తమిళనాడులో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్, చిన్నతనం నుంచే అత్యుత్తమ విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. పాఠశాల విద్య అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో ఉన్నత విద్య పూర్తి చేశారు. అనంతరం మైసూర్ యూనివర్సిటీ, కలకత్తా యూనివర్సిటీల్లో అధ్యాపకుడిగా సేవలు అందించిన పిదప ఆంధ్ర, ఢిల్లీ, బెనారస్ హిందూ యూనివర్సిటీలకు విసిగా సేవలు అందించారు. ఆక్సఫర్డ్, చికాగో యూనివర్సిటీలతో పాటు యునెస్కో బోర్డులో తన సత్తా చాటారు. డా: రాధాకృష్ణన్ అద్వితీయ మేధో సంపత్తిని గుర్తించిన భారత ప్రభుత్వం 1952లో భారత ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అదే క్రమంలో 1954లో దేశ రెండవ రాష్ట్రపతిగా 1967 వరకు విశేష సేవలు అందించారు. యునెస్కో చొరవతో 05 అక్టోబర్న ప్రతి ఏట "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం" జరుపుకోవడం కూడా కొనసాగుతున్నది. 1954లో భారత రత్న స్వీకరించిన రాధాకృష్ణన్, 16 పర్యాయాలు నోబెల్ సాహిత్య బహుమతికి, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. ఫిలాసఫీలో లోతైన పరిజ్ఞానం కలిగిన రాధాకృష్ణన్, తన జీవితకాలంలో పలు ప్రఖ్యాత పుస్తకాలు రచించారు.

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు:**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేదికగా మన గురువులకు కృతజ్ఞతలు తెలపడం, వారి దీవెనలు పొందడం, వారిని మనస్ఫూర్తిగా సన్మానించడం, సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రేమపూర్వకంగా ఉత్తరాలు రాయడం, విద్యాలయాల్లో సెల్ఫ్ గవర్నమెంటు డే పాటించడం, వారి సేవలను కొనియాడడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. నిస్వార్థ ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను తెలుపడానికి ఈ వేదిక ఎంతగానో ఉపకరిస్తుందని గమనించాలి. కంచే చేనును మెసినట్లు, నేటి ఉపాధ్యాయుల్లో కొందరు విధులను నిర్లక్ష్యం చేయడం, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడం, విధి నిర్వహణలో ఆల్కహాల్ సేవించడం, కాలక్షేపం కోసం ఉద్యోగం చేయడం, అభ్యంతరకరంగా ప్రవర్తించడం అత్యంత విచారకరం. రేపటి తరం నిర్మాతలుగా నేటి ఉపాధ్యాయులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి డిజిటల్-ఏఐ తరగతి గదుల్లో సాంప్రదాయంతో బోధనలు చేయడానికి ముందుకు రావాలని, ప్రతి విద్యార్థిని బాధ్యతగల పౌరులుగా మార్చడానికి కృషి చేయాలని కోరుకుందాం.

గురుః బ్రహ్మ గురుః విష్ణు గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ముఖ్యమంత్రి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్దాం.ఎమ్మెల్యే అమిలినేని సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతం చేయండి



**అనంతపురం :** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే మనమే ఎక్కువ జన సమీకరణతో సభకు వెళ్దామని జిల్లాలో జరుగుతున్న మొదటి సభ ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, 164 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభజరుగుతుందని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మహిళలను ఎక్కువగా తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నమని తెలిపారు ఆర్టీసీ బస్సులు ఏర్పాటుకు ప్రయత్నిస్తామని సూపర్ సిక్స్. సూపర్ హిట్ బహిరంగ సభ సన్నాహక సభ అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రజావేదిక నందు ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జరుగనున్న ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ కోసం సన్నాహక సభను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మన నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగాలంటే మెదటి సారి మన జిల్లా వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు, కేంద్ర మంత్రులు కూడా వస్తారు కాబట్టి మన ప్రాంతం నుంచి ఎక్కువ మంది వెళ్ళగలిగితే మనకు అవసరమైన నిధులు అడిగేందుకు బాగుంటుందన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ ఫోన్ చేసి ముఖ్యమంత్రి సభా వేదిక కోసం చేస్తున్న ఏర్పాట్లు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వేరే ప్రాంతాల్లో అయితే సభా వేదిక ఏర్పాట్లు చేయాలంటే చాలా ఇబ్బందులు ఉంటాయి కానీ అనంతపురంలో మీరు చేస్తున్న ఏర్పాట్లు చాలా బాగున్నాయని చెప్పడం నిజంగా చాలా సంతోషం. బీటీపీ కాలువ కోసం మెకానికల్ పనులు ప్రారంభించమని సదరు కాంట్రాక్ట్ సంస్థకు సి ఈ ద్వారా ఫోన్ చేయించాం పంచాయతీ రాజ్ ద్వారా మనకు 3000 కిలోమీటర్లు రోడ్లు అవసరమున్నాయి వాటిని కూడా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్దామని, 14 నియోజకవర్గాల్లో మన కళ్యాణదుర్గం ప్రాంతమే వెనుకబడినది అందుకోసం మన వీలైనంత ఎక్కువమందితో సభకు తరలివెల్దామన్నారు. కార్యకర్తలను, అభివృద్ధిని సమానంగా చూసుకుంటానని, కనీసం 10 వేలమంది మహిళలను సభకు తీసుకెళ్లాలని, అందుకు మహిళలు నాయకత్వం తీసుకుని సభకు తీసుకురావాలన్నారు.. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

# పేద,మధ్యతరగతి,ఎం ఎస్ ఎం ఇ లు, వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం జీఎస్టీ లో సంస్కరణలు....

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....



**కరీంనగర్ :**పేద , మధ్యతరగతి , ఎం ఎస్ ఎం ఇ లు, వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం జీఎస్టీ లో కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు చేపట్టిందని , జీఎస్టిలో పెను మార్పుల తో పేద మధ్యతరగతి వారిపై తగ్గి వారి జీవన ప్రమాణాలు మెరుగవ్వనున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. భారత 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జీఎస్టీ పై కీలక ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీఎస్టీ శ్లబుల మార్పు లతో సరుకుల ధరలు మరింత తగ్గి సామాన్యుడిపై భారం తగ్గి పోతుందన్నారు. ప్రధానంగా ఇప్పటివరకు ఉన్న 12, 28 శాతం స్లాబులలో ఉన్న వస్తువులను మిగిలిన స్లాబులలో కలపడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుతం 12 శాతం స్లాబులలో ఉన్న 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మారాయని, 28 శాతం స్లాబులలో ఉన్న 90 శాతం వస్తువులు 18 శాతం స్లాబులోకి మారాయన్నారు. జీఎస్టీ చట్టం ప్రకారం పాన్ మసాలా, పొగాకు , ఆన్లైన్ గేమింగ్ లాంటి వస్తువులకు 40 శాతం పన్ను విధించారని తెలిపారు. ముఖ్యంగా ప్రజానీకానికి అవసరమయ్యే పలు నిత్యావసర వస్తువులు " 0 " శాతం జీఎస్టీలో కొనసాగానున్నాయని, ఆరోగ్యం, విద్య , ఆరోగ్య సంరక్షణ సేవలు ఔషధలు ఇకపై చౌకగా లభించనున్నాయని తెలిపారు .

# చిక్కుల్లో శిఖర్ ధావన్



బెట్టింగ్ యాప్స్ వ్యవహారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు విచారణ ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా ఆ లిస్ట్‌లో చేరిపోయారు. బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శిఖర్ ధావన్‌కు తాజాగా సమన్లు జారీ చేశారు. అనే యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీ మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలున్నాయి. ఇక నిషేధిక బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా ఇప్పటికే పలువురు టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా వి హాజరైన విషయం తెలిసిందే. మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సైతం గత నెల ఈడీ ముందు హాజరయ్యారు.

# ఐపీఎల్ అభిమానులకు షాక్ టికెట్లపై 40శాతం జీఎస్టీ.




కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వస్తు, సేవల పన్ను విధానంలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పన్నుల విధానాన్ని సరళతరం చేస్తూ ఇప్పటి వరకు ఉన్న నాలుగు శ్లాబులను కేవలం రెండు శ్లాబులకు కుదిరించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ మండలి సమావేశంలో పలు కీలక తీసుకున్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న 12శాతం, 28శాతం శ్లాబులను తొలగించారు. ఇకపై 5శాతం, 18శాతం జీఎస్టీ శ్లాబులు మాత్రమే ఉంటాయి. కొత్త జీఎస్టీ శ్లాబులు ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో సామాన్యులకు కొంత వరకు ఊరట కలిగినా.. దేశంలో అత్యంత ప్రజాధారణ పొందిన క్రికెట్‌పై భారీగా ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్న ది. విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై ఏకంగా 40శాతం పన్ను విధించాలని జీఎస్టీ మండలి నిర్ణయించింది.ఐపీఎల్ టికెట్లపై 40శాతం జీఎస్టీ..ఇండియన్ ప్రీమియర్ లీగ్ వంటి క్రికెట్ ఈవెంట్లపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. ఇకపై ఐపీఎల్ స్పోర్ట్స్ ఈవెంట్ల టికెట్ల విక్రయాలపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. దాంతో టికెట్ ధరలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుంది. దాంతో ప్రేక్షకుల జేబులపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అయితే, 40శాతం రేటు ఐపీఎల్ వంటి ఈవెంట్లకు మాత్రమే వర్తించనున్నది. మరోవైపు, గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌లపై ఈ భారీ పన్ను విధించే అవకాశం లేదు. గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌కు ది. విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై టికెట్ రూ.500 వరకు ఉంటే.. గతంలో మాదిరిగానే జీఎస్టీ ఉండదు. రూ.500 కంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం చొప్పున జీఎస్టీ కొనసాగుతుంది. అంటే, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడా టోర్నమెంట్ల ప్రేక్షకులపై ఎటువంటి అదనపు భారం ఉండదన్న మాట.ఆ ఆటలపై కఠినంగా ప్రభుత్వం.బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలపాలను 40 శాతం పన్ను పరిధిలోకి తీసుకురావాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ నిర్ణయం ఈ రంగాల వ్యాపారాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరనున్నది. అయితే, జీఎస్టీ స్లాబ్‌లో మార్పుల కారణంగా ఐపీఎల్ వంటి ఫ్రాంచైజ్ ఆధారిత ఈవెంట్‌లు ఖరీదైనవి మారనుండగా.. గుర్తింపు పొందిన ఈవెంట్లలో పాల్గొనే ప్రేక్షకులకు మాత్రం ఉపశమనం కలుగనున్నది. ఈ నిర్ణయం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఒక కీలకమైన అడుగు అని నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలంలో, ప్రేక్షకుల భాగస్వామ్యం, ఐపీఎల్‌లాంటి ఈవెంట్ల ప్రజాధారణపై కనిపిస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు

## బీసీసీఐ అధ్యక్షుడిగా మాజీ క్రికెటర్ ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు



సెప్టెంబర్ చివరలో బీసీసీఐ అధ్యక్షుడి ఎన్నికలు జరుగనున్నాయి. జులై 9న 70 సంవత్సరాలు నిండడంతో రోజర్ బిన్నీ పదవి నుంచి తప్పుకున్నారు. దాంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. బీసీసీఐ అధ్యక్షుడితో పాటు ఐపీఎల్ చైర్మన్ పదవికి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నాయి. అయితే, ఎన్నికల సమయంలో ప్రస్తుత ఐపీఎల్ చైర్మన్ అరుణ్ కుమార్ ధుమాల్ తప్పనిసరి మూడేళ్ల కూలింగ్ పీరియడ్‌లో కొనసాగే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. అదే సమయంలో ఓ ప్రముఖ క్రికెటర్‌ను బీసీసీఐ అధ్యక్షుడిని చేయాలనే ప్రణాళిక ఉన్నది. గతంలో సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీలను అధ్యక్షులుగా నియమించిన విషయం తెలిసిందే. ఈ సారి కూడా పెద్ద ఆటగాడినే అధ్యక్షుడిగా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే, ఆ ప్లేయర్ ఎవరన్నది ఇంకా నిర్ణయించలేదని సమాచారం. ఏ క్రికెటర్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారో.. వారి కోసం అన్వేషణ మొదలైంది.ఐపీఎల్ చైర్మన్ పదవికి శుక్లా పేరు.ఐపీఎల్ చైర్మన్ పదవికి ఇద్దరు పేర్లు చర్చిస్తున్నారు. ఇందులో బీసీసీఐ ఉపాధ్యక్షుడి రాజీవ్ శుక్లా, ముంబయి క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సంజయ్ నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. శుక్లా గతంలో కూడా ఐపీఎల్ చైర్మన్‌గా పని చేశారు. అయితే, ఇంకా ఎవరి పేరును ఖరారు చేయలేదు. శుక్లా ఐపీఎల్ చైర్మన్ అయితే.. బీహార్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, బీజేపీ నాయకుడు రాకేష్ తివారీని ఉపాధ్యక్షుడిగా చేసే అవకాశం ఉంది. కొన్ని పదవులకు మాత్రం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు లోధా కమిటీ రాజ్యాంగం మేరకు జరుగుతాయి. జాతీయ క్రీడా పరిపాలన బిల్లు ఇంకా నోటిఫై లేదు. దాని కారణంగా బిల్లు ప్రకారం ఎన్నికలు జరిగే అవకాశం లేదు.లోధా కమిటీ ప్రకారం ఎన్నికలు.రాజీవ్ శుక్లా 2020లో ఉపాధ్యక్షుడి నియామకమయ్యారు. లోధా కమిటీ ప్రకారం, ఆయనకు మరో సంవత్సరం పదవీకాలం మిగిలి ఉంది. ఆ తర్వాత ఆయన కూలింగ్ పీరియడ్‌లో వెళ్లాల్సి ఉంటుంది. అయితే, వచ్చే ఏడాది వార్షిక సర్వసభ్య సమావేశంలో బిల్లు ప్రకారం ఎన్నికలు జరిగితే.. ఆయన కూలింగ్ పీరియడ్‌లో వెళ్లాల్సిన అవసరం ఉండదు. దేవ్‌జిత్ సైకియా జాయింట్ సెక్రటరీ, సెక్రటరీగా మూడు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. కానీ, ఆయన తదుపరి కార్యదర్శిగా కొనసాగుతారు. జాయింట్ సెక్రటరీలు రోహన్ దేశాయ్, ప్రభతేజ్ భాటియా ఒక సంవత్సరం పూర్తి చేశారు. ఇద్దరూ తమ పదవీకాలాన్ని మరికొద్ది రోజులు కొనసాగించనున్నారు..

## టీ20లో ఆఫ్ ది సిరీస్ అవార్డులు మనోడికే




అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాళ్ల ప్రదర్శన కేవలం పరుగులు, వికెట్ల ఆధారంగా మాత్రమే కాదు, వారి నిలకడ, మ్యాచ్ విన్నర్ ప్రదర్శనల ద్వారా కూడా అంచనా వేస్తారు. అటువంటి రికార్డులలో ఒకటి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు. ఇది ఒక సిరీస్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆటగాడికి లభిస్తుంది. ఈ విషయంలో భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు.విరాట్ కోహ్లీ 7 అవార్డులుభారత మాజీ కెప్టెన్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 2010 నుంచి 2024 మధ్య ఆడిన 125 మ్యాచ్‌లు, 46 సిరీస్‌లలో తన అద్భుతమైన ప్రదర్శనతో ఏకంగా 7 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచు కున్నాడు. అతనికి ఈ స్థానాన్ని అందించాయి. మరో స్టార్ బ్యాట్స్‌మెన్ సూర్యకు మార్ యాదవ్ చాలా తక్కువ సమయంలోనే ఈ జాబితాలో చేరాడు. 2021 నుంచి 2025 మధ్య ఆడిన 83 మ్యాచ్‌లు, 23 సిరీస్‌లలో సూర్య 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతని 360 డిగ్రీ బ్యాటింగ్ స్టైల్, అద్భుతమైన స్ట్రైక్ రేట్ అతడిని టీ20 క్రికెట్‌లో సూపర్‌స్టార్‌గా మార్చాయి. వనిందు హసరంగా 5 అవార్డులుశ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగా కూడా ఈ జాబితాలో ఉన్నాడు. అతను 2019 నుంచి 2025 మధ్య ఆడిన 79 మ్యాచ్‌లు, 24 సిరీస్‌లలో 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టైటిల్‌ను గెలుచు కున్నాడు. హసరంగా బంతి, బ్యాట్ రెండింటితోనూ గేమ్ ఛేంజర్‌గా నిరూపించుకున్నాడు.

# భగ్గుమన్న బంగారం సరికొత్త రికార్డు స్థాయికి పుత్తడి ధర



బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. వరుసగా ఎనిమిదో రోజూ పెరగడంతో పుత్తడి ధర సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. రూపాయి బలహీన పడటం, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నడుమ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,07,550కు చేరిందని ఇండియా బుల్లియన్స్ అసోసియేషన్ తెలిపింది. బుధవారం తులం ధర రూ.1,07,070గా ఉన్నది.బంగారం ధరలు వరుసగా పెరుగడం ఇది ఎనిమిదో సారి. 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1000 పెరిగి తులానికి రూ.1,06,200 పెరిగింది. ఇక వెండి ధర కిలోకు రూ.1,26,100 వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఆల్ టైమ్ హై 3,547.09 డాలర్లకు చేరింది. గతేడాది ఆగస్టు 31 పుత్తడి ధర అత్యధికంగా రూ.1,03,910కు చేరింది. అనంతరం నవంబర్ 15 నాటికి రూ.74,240కు తగ్గింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ.. రూ.లక్ష 7 వేలు దాటి సరికొత్త రికార్డు వైపు పరుగులు పెడుతున్నది. ఇక కిలో వెండి రూ.1,25,520గా ఉన్నది. శుక్రవారం అది మరింత పెరిగి రూ.1,25,735కు చేరుతుందని ఇండియా బులియన్ అసోసియేషన్ వెల్లడించింది. బంగారం ధర ఏ నగంలో ఎంతంటే.ఢిల్లీ- రూ.1,07,210చెన్నై- రూ.1,07,670

# కోలుకున్న స్టాక్ మార్కెట్లుసెన్సెక్స్



408, నిఫ్టీ 135 పాయింట్ల లాభం దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. మెటల్, జీఎస్టీ రేట్ల తగ్గింపుపై కౌన్సిల్ సమావేశం ప్రారంభం కావడం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా ఒక దశలో 700 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 409.83 పాయింట్లు అందుకొని 80,567.71 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 135.45 పాయింట్లు అందుకొని 24,715.05 వద్ద స్థిరపడింది. మార్కెట్లో టాటా స్టీల్ 5.90 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ, ఎటర్నల్, ఎస్బీఐ, ట్రెంట్, టాటా మోటర్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కొటక్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, బీఈఎల్, మారుతి, రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, ఇన్ఫోసిస్, ఎన్‌టీపీసీ, హెచ్‌యూఎల్, టీసీఎస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అత్యధికంగా మెటల్ రంగ సూచీ 3.08 శాతం ఎగబాకింది. దీంతోపాటు కమోడిటీస్ 1.53 శాతం, హెల్త్‌కేర్ 1.20 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్, వాహన రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించింది. ఐటీ, టెక్నాలజీ రంగ షేర్లు నష్టపోయాయి.

## ఇది కదా పండగంటే సామాన్యులకు బంపర్ బొనాంజా



దసరా, దీపావళికి ముందు ప్రజలకు భారీ రిలీఫ్ ఉంటుందని ఎర్రకోట సాక్షిగా చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను నిజం చేస్తూ.. జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చి ంది. అందులో ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం. కొన్నింటిపై మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. సగటున ఓ కుటుంబానికి చూస్తే.. కనీసం 1500 నుంచి 2000 వరకూ ఆదా అవుతుందనే అంచనాలున్నాయ్.. ఇంట్లో కిరాణా మొదలు వివిధ రకాల వస్తువుల కొనుగోళ్ల విషయంలో మనకు బెనిఫిట్స్ ఎలా ఉండబోతున్నాయో చూడండి..మనకు బెనిఫిట్స్ ఎలా ఉండబోతున్నాయో చూడండి.నిత్యావసర వస్తువులపై 18శాతం ఉన్న జీఎస్టీని 5శాతానికి తగ్గించింది కేంద్రం. హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్‌లు, సబ్బులు, షేవింగ్ క్రీమ్ ధరలు భారీగా తగ్గనున్నాయి.వెన్న, నెయ్యి, మజ్జిగ, పాల ఉత్పత్తులు, ప్రీ-ప్యాకేజ్డ్ నమ్‌కీన్, మిక్చర్, వంట సామగ్రి, పాలసీసాలు 12 నుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించింది కేంద్రంప్యాకేజ్డ్ చపాతీ, రోటి, పరోటా.. డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్, సీ-ఫుడ్, ఐస్‌క్రీమ్స్, ఫ్రూట్ డ్రింక్స్ కూడా 12 నుంచి 5 శాతానికి తగ్గనున్నాయి బేకరీ ఉత్పత్తులు, పన్నీర్-చెనా, సాస్ అండ్ సలాడ్స్, జామ్ అండ్ జెల్లీస్, ప్లాంట్ బేస్డ్ మిల్క్ , భుజియా అన్నింటిపై 12 నుంచి 5శాతం జీఎస్టీకి తగ్గాయి.వ్యవసాయం రంగానికి ఉపయోగించే వస్తువులపై 12 నుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించింది కేంద్రం. ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు, బయో పెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పరికరాలు అన్నీ 12 నుంచి 5శాతానికి వచ్చాయి. వీటిపై కూడా రైతులకు భారీగా ఆదా అయ్యే అవకాశం ఉంది.పేదలు, మధ్యతరగతికి ఊరటనిచ్చేలా పన్ను శ్లాబుల కుదింపునకు జీఎస్టీ కౌన్సిల్ పచ్చజెండా ఊపింది. వ్యక్తిగత బీమా, లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్‌పై 18 శాతం జీఎస్టీ నుంచి జీరోకు తీసుకొచ్చారు. ఇకపై బీమా సదుపాయాలపై ఎటువంటి జీఎస్టీ అనేది ఉండదు.మెడికల్ ఆక్సిజన్, డయాగ్నొస్టిక్ కిట్‌లు, గ్లూకోమీటర్, కళ్లజోళ్లు లాంటి వాటిపై 12 నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గించారు. దీనివల్ల హాస్పిటల్ బిల్లులు భారీగా ఆదా అయ్యే అవకాశం ఉందివాహనరంగంలో.. ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీ 28 నుంచి18 శాతానికి తగ్గించింది కేంద్రం.పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్, 1200 సీసీలోపు ఉన్న కార్లపై 28 నుంచి 18 శాతానికి తగ్గనుంది.ఇక డీజిల్, 1200 సీసీలోపు ఉన్న డీజిల్ హైబ్రిడ్ కార్లు, ట్రైసైకిల్స్ కూడా 18 శాతానికి తగ్గుతాయి.350 వరకు ఉన్న బైక్‌లు, మినీలారీలు, లు ట్రాలీఆటోలపై జీఎస్టీ 18 శాతానికి తగ్గనున్నాయిఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విషయానికి వస్తే..32 అంగ లాలకు మించిన టీవీలు, ఏసీలు, కంప్యూటర్ మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్ వాషింగ్ మిషన్లపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గింది.


# సూచీలకు లాభాల జోష్




జీఎస్టీ సంస్కరణలు దేశీయ సూచీలకు మంచి బూస్టింగ్ ఇస్తున్నాయి. గత వారం నష్టాలను చవిచూసిన సూచీలు ఈ వారం లాభాల్లో చలిస్తున్నాయి. జీఎస్టీ నూతన సంస్కరణలు మదుపర్లలో విశ్వాసాన్ని కలిగించడంతో సూచీలు భారీగా లాభపడుతున్నాయి. జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు దేశ అభివృద్ధికి సహకరిస్తా యని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో కొనసాగుతు న్నాయి.బుధవారం ముగింపు (80, 567)తో పోల్చుకుంటే గురువారం ఉదయం భారీ లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. గురువారం ఉదయం దాదాపు 900 పాయింట్ల లాభాంతో సెన్సెక్స్ ప్రారంభమైంది. దాదాపు అన్ని రంగాలు లాభాలను ఆర్జిస్తున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 457 పాయింట్ల లాభంతో 81, 024 వద్ద కొనసాగు తోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 138 పాయింట్ల లాభంతో 24, 853 వద్ద కొనసాగుతోంది.సెన్సెక్స్‌లో ఎమ్ అండ్ ఎమ్, బజాజ్ ఫైనాన్స్, బ్రిటానియా, కోల్గేట్, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పేటీఎమ్, కల్యాణ్ జువెల్లర్స్, పిరామిల్ ఫార్మా, కోఫోర్జ్ లిమిటెడ్, సెయిల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 152 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 175 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.09గా ఉంది.

# ఓజీ తిరిగి వచ్చాడు

బాక్సాఫీస్ యొక్క నిజమైన 'ఓజీ' తిరిగి వచ్చాడు. ఉత్తర అమెరికాలో రికార్డులను బద్దలు కొట్టిన పవన్ కళ్యాణ్ తుఫాను. విడుదలకు మూడు వారాల ముందే రికార్డుల వేట మొదలుపెట్టిన 'ఓజీ'. పవన్ కళ్యాణ్ స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. తన అసాధారణ క్రేజ్ తో ఎన్నో రికార్డులను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ' తుఫానుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు.ప్రతిరోజు నాకు ఫిజికల్ టచ్ కావాలి.. లేకుంటే నిద్రపట్టదు.. టాలీవుడ్ నటి షాకింగ్ కామెంట్ ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. ఆకలితో ఉన్న చిరుతపులిలా, పవన్ కళ్యాణ్ ఒకదాని తర్వాత ఒకటి అన్నట్టుగా రికార్డులను వేటాడుతున్నారు. ఓజీ చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, ప్రతి గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి.ఇన్నాళ్లు ఏమైపోయిందో ఈ భామ..! బిగ్ బాస్ రతికా గుర్తుందా.? ఇప్పుడు ఎలా ఉందంటే 'ఓజీ'పై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 'ఓజీ' వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించి, మైలురాయి చిత్రంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పవన్ కళ్యాణ్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. 'ఓజీ' అనే శక్తివంతమైన టైటిల్ కి తగ్గట్టుగానే.. ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద పవన్ కళ్యాణ్ తుఫాను సృష్టిస్తున్నారు. త్వరలోనే ఈ తుఫాను ప్రపంచవ్యాప్తంగా విస్తరించనుంది.




# అనుష్క ఘాటి రిలీజ్ గ్లింప్స్ ప్రభాస్ చేతుల మీదుగా స్పెషల్ సర్‌ప్రైజ్




చాలా కాలం తర్వాత స్వీటీ అనుష్క నుంచి వస్తున్న అవైటెడ్ చిత్రమే "ఘాటి". దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందడంతో ఆల్రెడీ సాలిడ్ బజ్ ఈ సినిమాపై ఉంది. అయితే దానిని మరింత లెవెల్లో పెంచే విధంగా ఇప్పుడు వచ్చిన రిలీజ్ గ్లింప్స్ ఉందని చెప్పాలి. రెబల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన ఈ గ్లింప్స్ ఫుల్ ఆన్ యాక్షన్ మోడ్ లో కనిపిస్తుండడం సినిమాపై భారీ హైప్స్ పెంచిందని చెప్పాలి. స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'ఘాటి' కాగా, ఈ నెల సెప్టెంబర్ 5న గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ యాక్షన్ డ్రామా రేపు విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ల స్పీడ్ పెంచింది.సినిమా విడుదలకు ఒక్క రోజు ముందు, అంటే గురువారం, ప్రత్యేకంగా రూపొందించిన 'ఘాటి రిలీజ్ గ్లింప్స్' ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ విడుదల చేయడం విశేషం. అనుష్క-ప్రభాస్ మధ్య ఉన్న బంధాన్ని చూసి ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్లింప్స్‌లో అనుష్క శెట్టి పవరఫుల్ పాత్రలో అద్భుతంగా కనిపించింది. విజువల్స్ గ్రాండియర్, నేపథ్య సంగీతం అన్నికూడా సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. 'ఘాటి' చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నారు. పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ ఈ సినిమా రూపొందింది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.ఈ సినిమాలో అనుష్కతో పాటు విక్రమ్ ప్రభు, జగపతి బాబు, జిషు సేన్‌గుప్తా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వేదం తర్వాత అనుష్క-క్రిష్ కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. 'వేదం' వంటి క్లాసిక్ తర్వాత ఈ ఇద్దరి కాంబోలో వస్తున్న సినిమా ఎలా ఉంటుందోనని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. సోషల్ రెలెవెంట్ కాన్సెప్ట్, కమర్షియల్ ఎలిమెంట్స్, పవర్‌ఫుల్ ఫీమెల్ లీడ్ ఇవన్నీ కలిపి 'ఘాటి' సినిమాను హైప్డ్ ప్రాజెక్ట్‌గా మార్చాయి. సెప్టెంబర్ 5న ఈ థియేటర్లలో ఎలా అలరిస్తుందో చూడాలి!

# అప్పుడు ఎవడ్రా బిగ్ బాస్ అంది





బిగ్ బాస్ గేమ్ షోలో పాల్గొనాలని చాలా మంది ఆశపడుతూ ఉంటారు. బిగ్ బాస్ గేమ్ షోలో మొన్నటి వరకు సెలబ్రెటీలు, సీరియల్ నటీనటులు, ఎక్కువ పాపులర్ అయిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెడుతున్నారు. కానీ ఇప్పుడు సామాన్యులకు కూడా బిగ్ బాస్ హౌస్లోకి అడుగుపెడుతున్నారు. ఇప్పటికే బిగ్ బాస్ ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. ఇక ఇప్పుడు బిగ్ బాస్ సీజన్ 9 త్వరలోనే ప్రారంభంకానుంది. ఇప్పటికే బిగ్ బాస్ 9లోకి అడుగుపెట్టే సామాన్యుల కోసం అగ్నిపరీక్ష అనే షో నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియకు ముగ్గురు జడ్జిలు ఉండనున్నారు. బిగ్?బాస్ సీజన్ 4 విన్నర్ అభిజిత్, బిగ్?బాస్ నాన్ స్టాప్ విన్నర్ బింధుమాధవి, బిగ్?బాస్ మాజీ కంటెస్టెంట్ నవదీప్ కామన్ మ్యాన్ సెలక్షన్ ప్రాసెస్ చూస్తున్నారు. ఇప్పటికే కొంతమందిని ఫిల్టర్ చేశారు కూడా.. ఈ ప్రాసెస్ జెట్ స్పీడ్‌తో జరుగుతుంది.ప్రతిరోజు నాకు ఫిజికల్ టచ్ కావాలి.. లేకుంటే నిద్రపట్టదు.. టాలీవుడ్ నటి షాకింగ్ కామెంట్స్ అగ్నిపరీక్షలో పాల్గొనే వారిలో ఓ ముద్దుగుమ్మ గతంలో బిగ్ బాస్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది. ఎవడ్రా బిగ్ బాస్ అంటూ మండిపడ్డ ఆమె ఇప్పుడు బిగ్ బాస్ సీజన్ 9లోకి ఎంట్రీ ఇవ్వాలని గట్టిగానే ప్రయతినిస్తుంది. దయచేసి నాకు ఓటేయండి అంటూ రిక్వెస్ట్ చేస్తుంది. ఆమె పేరు అనూష రత్నం.. ఈ అమ్మడు సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్. నెట్టింట ఈ చిన్నది తన వీడియోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఈ చిన్నది బిగ్ బాస్ హౌస్ లోకి పెట్టాలని ప్రయత్నిస్తుంది.

# ఆ కారణంతోనే సినిమాలు తగ్గించానంటున్న



టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'ఘాటి' సెప్టెంబర్ 5న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. హీరోగా విక్రమ్ ప్రభు నటించారు.ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలు ఏర్పరిచాయి. ఈ సందర్భంగా అనుష్క ఓ ఇంటర్వ్యూలో సినిమాపై, తన పాత్రపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఘాటి చిత్రంలో శీలావతి పాత్ర నాకు ప్రత్యేకమైనది. ఇప్పటివరకు చేసిన పాత్రల్లో భిన్నంగా ఉంటుంది.ఇందులో బ్యూటిఫుల్ షేడ్స్ ఉన్నాయి. ఇది కంఫర్ట్ జోన్ దాటి చేసిన ఛాలెంజింగ్ రోల్. నా ఫిల్మోగ్రఫీలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే క్యారెక్టర్ అని అనుష్క చెప్పారు. 'వేదం' తర్వాత మరోసారి క్రిష్ డైరెక్షన్‌లో నటించడం పట్ల అనుష్క ఆనందం వ్యక్తం చేశారు. "సరోజ్ పాత్రకు కొనసాగింపుగా ఏదైనా చేయాలనుకుంటూ ఉన్న సమయంలో 'ఘాటి' కథ వచ్చింది. క్రిష్ గారు ఎప్పుడూ నన్ను కొత్త కోణంలో చూపిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి ప్రయోగమే" అని చెప్పుకొచ్చారు. ఇక్కడ గంజాయి ఎలిమెంట్ ఉన్నా, ఇది ఒక కమర్షియల్ ఎంటర్‌టైనర్. ఇందులో ఒక పాజిటివ్ మెసేజ్ ఉంటుంది. ఆడియన్స్‌ని టచ్ చేస్తుంది అని వివరించారు. 'కుందేటి చుక్క' అనే పదం వినగానే నాకెంతో ఇష్టం వచ్చింది. చిన్న మాటలతో కథలో డెప్త్ తీసుకురావడం క్రిష్ స్టైల్. కెమెరామాన్ మనోజ్ విజువల్స్ అద్భుతంగా తీసుకున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సాగర్ ఇచ్చిన బీజీఎమ్ ఈ సినిమాకి ఒక ప్రత్యేక క్యారెక్టర్ లా పనిచేస్తుంది" అని వివరించారు.ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ ప్రయాణంలో నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇకపై ఒక అవుట్ అండ్ అవుట్ నెగటివ్ పాత్ర చేయాలన్న కోరిక ఉంది. బలమైన పాత్ర వస్తే తప్పకుండా చేస్తాను. ప్రస్తుతం ఒక మలయాళ సినిమా చేస్తున్నాను. అదే నా ఫస్ట్ మలయాళ ప్రాజెక్ట్. త్వరలోనే ఒక కొత్త తెలుగు సినిమా కూడా స్టార్ట్ అవుతుంది. ఆ వివరాలు త్వరలో వెల్లడి అవుతాయి అని అనుష్క తెలిపారు. ఇప్పుడు ఎక్కువగా ట్రావెలింగ్, బుక్స్ చదవడం చేస్తుంటాను. ప్రస్తుతం మహాభారతం చదువుతున్నాను. గత రెండు సంవత్సరాలుగా ఎక్కువ సమయం ఫ్యామిలీతో గడుపుతున్నాను అని చెప్పారు.


# రూ.30 కోట్ల బడ్జెట్‌తో రూ.100 కోట్ల కలెక్షన్లు

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన 'లోకా: చాప్టర్ 1చంద్ర' చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. కేవలం రూ. 30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన వారం రోజులకే రూ.101 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మలయాళం జానపదం నుంచి తీసుకున్న కథ ఆధారంగా దానికి సూపర్ వుమెన్ కథను జోడించి హిట్‌ను అందుకున్నాడు దర్శకుడు డామినిక్ అరుణ్. కళ్యాణి ప్రియదర్శన్ ఈ సినిమాలో సూపర్‌హీరోగా నటించగా.. ప్రేమలు నటుడు నస్లెన్ కె. గఫూర్ కథానాయకుడిగా నటించాడు.ఈ సినిమా కేవలం మలయాళంలోనే కాకుండా, తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ మంచి వసూళ్లను రాబడుతుంది. మలయాళ పరిశ్రమలో ఇంత తక్కువ సమయంలో రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రాల్లో ఇది ఒకటి కాగా.. మహానటి, రుద్రమదేవి వంటి చిత్రాల కంటే ఎక్కువ వసూళ్లు సాధించిన సౌత్ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాగా ఈ చిత్రం రికార్డు సృష్టించింది. మరోవైపు లోక యూనివర్స్‌లో భాగంగా ఇందులో మొత్తం ఐదు పార్టులు ఉంటాయని దర్శకుడు ప్రకటించాడు.





# అరవింద్ కు ప్రధాని లేఖ

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, అల్లు అర్జున్ నానమ్మ కనకరత్నం ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసింది. ఇటీవల కన్నుమూసిన అల్లు కనకరత్నం మృతికి ప్రధాని నరేంద్ర మోదీ సంతాపాన్ని తెలిపారు. ఈ మేరకు ఆయన అల్లు అరవింద్ కు ఓ సందేశాన్ని పంపారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత, స్వర్గీయ అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపాన్ని తెలిపారు.తల్లిని కోల్పోయిన అల్లు అరవింద్ ను ఓదార్చుతూ తన మనసులోని భావాలను లేఖ రూపంలో తెలియచేశారు.




ప్రధాని లేఖను అందుకున్న అరవింద్... తిరిగి ప్రధానికి కృతజ్ఞతలు తెలియచేశారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకూ వెళ్ళొచ్చిన అల్లు రామలింగయ్య, అప్పట్లో కనకరత్నం పెళ్ళి సంబంధం వచ్చినప్పుడు వెంటనే ఇష్టపడి ఆమెను వివాహం చేసుకున్నారు. ప్రధాని లేఖను అందుకున్న అరవింద్... తిరిగి ప్రధానికి కృతజ్ఞతలు తెలియచేశారుఅందుకు కారణం అప్పట్లోనే ఆమె నూలు వడకడాన్ని అల్లు రామలింగయ్య చూశారట. స్వదేశీ ఉద్యమం బలంగా ఉన్న ఆ రోజుల్లో నూలు వడకడం అందరూ నేర్చుకోవాలని గాంధీ పిలుపునిచ్చారు. అందులో భాగంగా కనకరత్నం నూలు వడకడాన్ని చూసిన రామలింగయ్య ఆమెను ఇష్టపడి పెళ్ళి చేసుకున్నారని చెబుతుండేవారు.

# మోదీ తర్వాతి స్థానంలో ఎన్టీఆర్




సోషల్ మీడియాలో ప్రతిరోజూ ఎవరో ఒకరిపై చర్చలు జరుగుతూనే ఉంటాయి. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీ సెలబ్రిటీలు, క్రికెటర్లకు సంబంధించిన డిస్కషన్లు ఎక్కువగా దర్శనమిస్తుంటాయి. తాజాగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ 2025 ఆగస్టు నెలకు సంబంధించి "ఇండియాలో మోస్ట్ టాక్డ్ పర్సనాలిటీస్" లిస్టును విడుదల చేసింది. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ టాప్ లో నిలవగా, ఆయన తర్వాతి స్థానంలో టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఉన్నారు.ఈ టాప్ 10 లిస్టులో 5 మంది సినిమా స్టార్లు ఉన్నారు. విశేషంగా, బాలీవుడ్ నుంచి మాత్రం ఎవరూ లేరు. టాలీవుడ్ నుంచి ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్, మహేష్ బాబు ఉండగా, కోలీవుడ్ నుంచి విజయ్, రజనీకాంత్ నిలిచారు. అయితే ఎన్టీఆర్ ఎందుకు ట్రెండింగ్‌లోకి వచ్చాడంటే. ' తో గ్లోబల్ క్రేజ్ తెచ్చుకున్న తారక్, ఇటీవల విడుదలైన 'దేవర'తో మరో హిట్ అందుకున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com